గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్ సి ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.


# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక


ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 213, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, బుధవారం - 319 - సెప్టెంబర్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

నోరెళ్ల బెడుతారు,,! : మరో రికార్డు

## సృష్టించబోతున్న ఎలన్ మస్క్..



న్యూఢిల్లీ : స్పేస్ ఎక్స్, టెస్లాతో ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా రికార్డులు సృష్టించిన ఎలన్ మస్క్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ క్రమంలోనే ఆయన ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా కూడా ఆయన వార్తల్లో నిలుస్తున్నారు. అదేమంటే.. మరో రికార్డును తన ఖాతాలోకి వేసుకోబుతున్నారు. ప్రపంచలోనే తొలి ట్రిలియనీర్ గా నిలవనున్నారు. 2027 నాటికి ఆయన ట్రిలియన్ డాలర్లు మిగతా..2లో

సుఖోయ్ ఇంజిన్‌ల కొనుగోలుకు ప్రభుత్వం ఆమోదం..

## ఒప్పందంపై సంతకం



న్యూఢిల్లీ : దేశ రక్షణ శక్తిని బలపరిచేందుకు నిరంతరం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. రక్షణ మంత్రిత్వ శాఖ, హెచ్ఏఎల్ సీనియర్ అధికారులు సోమవారం ఒప్పందంపై సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ సెక్రటరీ, ఎయిర్ ఫోర్స్ చీఫ్ పాల్గొన్నారు.అయితే, ఈ ఏరో ఇంజిన్లను హెచ్ఏఎల్ యొక్క మిగతా..2లో

ఆయనకు కొంచెం తిక్కుంది.. ఆ తిక్కకు లెక్కలేదు.

## ప్రపంచానికి షాక్ ఇచ్చిన నార్త్ కొరియా



న్యూఢిల్లీ : నాకొంచెం తిక్కుంది.. ఆ తిక్కకు లెక్కుంది.. ఇది హీరోల డైలాగ్.. కానీ ఆయన వెర్షన్ వేరే.. ఆయనకు కొంచెం తిక్కుంది.. ఆ తిక్కకు లెక్కలేదు. అవును మరి ఆయన రూటే సపరేటు.. అవతలి వ్యక్తి ఎంతటి పెద్దైనా సరే.. ఈ తిక్కలోడి జోలికి వస్తే చెడుగుడు ఆడేస్తాడు. ఇక ఉరిశిక్షలు అక్కడ షరా మామూలే.. మిగతా..2లో

## ప్రకాశం బ్యారేజీ బోట్ల కేసులో ఇద్దరి అరెస్ట్ - టీడీపీ, వైసీపీ పరస్పర విమర్శలు



2లో

విజయవాడ : ప్రకాశం బ్యారేజీని బోట్లు ఢీకొట్టిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసు దర్యాప్తును ముమ్మరం చేసిన పోలీసులు...ఇద్దరిని అరెస్టు చేశారు. ఇటీవల కృష్ణా నదికి భారీగా వరద నీరు వచ్చింది. వరదల సమయంలో

# మా డిమాండ్ నెరవేర్చితే మోదీ ఎంచుకున్న లక్ష్యానికి సహకరిస్తాం

- దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్
- కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 50 శాతానికి పెంచాలని డిమాండ్
- అప్పుడు 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలన్న మోదీ లక్ష్యానికి సహకరిస్తాం
- తెలంగాణకు భారీ రుణభారం సవాల్‌గా మారింది
- ప్రజాభవన్ లో 16వ ఆర్థిక సంఘం సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి..
- మా రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్ గా పిలుస్తున్నాం




హైదరాబాద్: కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41 నుంచి 50 శాతానికి పెంచాలని, ఈ డిమాండ్‌ను నెరవేర్చితే.. దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలన్న ప్రధాని నరేంద్రమోదీ ఎంచుకున్న లక్ష్యానికి పూర్తిగా సహకరిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాభవన్‌లో 16వ ఆర్థిక సంఘం సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బలమైన పునాదులు ఉన్నప్పటికీ ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. భారీ రుణ భారం రాష్ట్రానికి సవాల్‌గా మారిందని వెల్లడించారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణభారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకున్నట్లు తెలిపారు. ఇందులో బడ్జెట్ రుణాలతో మిగతా..2లో

## ఈ నెల 16న ఢిల్లీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ నెల 16న ఆయన ఢిల్లీ పర్యటన ఖరారైంది. ఆయనతో పాటు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు కూడా వెళ్లే అవకాశాలు ఉన్నాయి. ఈ పర్యటనలో మంత్రివర్గ విస్తరణపై ప్రధానంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి. అలాగే నామినేటెడ్ పోస్టుల భర్తీ, పీసీసీ కార్యవర్గ కూర్పు తదితర అంశాలపై పార్టీ అధిష్ఠానంతో చర్చించే అవకాశం ఉంది. పీసీసీ అధ్యక్ష పదవి, కేబినెట్ విస్తరణ వంటి అంశాలపై పార్టీ అధిష్ఠానం చాలా రోజులుగా కసరత్తు చేస్తోంది. ఇటీవలే అధ్యక్షుడిని నియమించారు. సామాజిక సమీకరణాల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో కేబినెట్ విస్తరణ వాయిదా పడుతూ వస్తోంది.

## భారీ ఆఫర్.. ఎలక్ట్రానిక్ వస్తువులకు ఉచితంగా సర్వీస్ సేవలు..




- పైగా స్పేర్ పార్టులపై 50% డిస్కౌంట్ కూడా..
- ఎల్జీ సంస్థ కూడా వరద బాధితులకు సాయం

# పెరిగిన గోదావరి..

- రాష్ట్రంలో నేడు, మోస్తరు వానలు
- భద్రాద్రి జిల్లాలో కుండపోత..
- వరద బాధిత కుటుంబాలకు 16,500: పొంగులేటి
- రేపు తెలంగాణకు కేంద్ర బృందం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- పొంగిన వాగులు, వంకలు
- చెరువులో పడి ఒకరి మృతి
- పెరిగిన గోదావరి నీటిమట్టం
- నేడు, రేపు మోస్తరు వర్షాలు




భద్రాద్రి జిల్లా: భద్రాద్రి జిల్లాలో ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఎడతెరిపిలేని భారీ వర్షం కురవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పలు మండలాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లాయి. అక్కడక్కడ పంటలు నీట మునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలోని పెద్ద గొల్లగూడెంలో చింతలచెరువులో ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి పడి మృతి చెందాడు. అశ్వారావుపేటలో 8 సెం.మీ., టేకులపల్లిలో 4.6, ఇల్లందులో 4.3 సెం.మీ. వర్షపాతం నమోదైంది. జూలూరుపాడు మండలంలో గుండెపుడిలోని చెరువు కట్ట కోతకు గురైంది. అధికార యంత్రాంగం మరమ్మతులు చేపట్టింది. గోధుమవాగు పొంగి ప్రవహించడంతో పెనుబల్లి వద్ద వంతెనపైకి నీరు రావటంతో రాకపోకలను నిలిపేశారు.

చర్ల మండలం తాలిపేరు నుంచి 24 గేట్లు ఎత్తి 1.30 లక్షల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. పాల్వంచ మండలంలోని కిన్నెరసాని ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరగడంతో 2 గేట్లు ఎత్తి 11 వేల క్యూసెక్కుల నీటిని వదిలారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా మిగతా..2లో



2లో

## బుడమేరుకు మళ్లీ వరద.. ఆ ప్రాంతాలకు మళ్లీ ముంపు ముప్పు

7 అడుగుల ఎత్తున ప్రవాహం వచ్చే ఛాన్స్

చంద్రబాబు ప్రభుత్వం వీఆర్వోపై

## క్రమ-శిక్షణా చర్యలు



2లో

వరద బాధితుడిపై చెయ్యి చేసుకున్న వీఆర్వో
నన్నే ప్రశ్నిస్తావా అంటూ మహిళా వీఆర్వో వీరంగం
వీఆర్వో జయలక్ష్మిని విధుల నుంచి సస్పెండ్

# మోదీపై నాకేం ద్వేషం లేదు..

- టెక్సాస్ యూనివర్సిటీ విద్యార్థులు, ఎన్ఆర్ఐలతో ఎంపీ భేటీ
- ఆయన ఆలోచనా విధానం వేరు, తనది వేరని వివరణ
- మోదీతో విభేదిస్తా తప్ప ఆయనంటే ద్వేషం లేదన్న కాంగ్రెస్ అగ్రనేత



ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ అంటే తనకేమీ ద్వేషం లేదని కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఆయన ఆలోచనా విధానాన్ని విభేదిస్తాను తప్ప ఆయనను ద్వేషించడంలేదని వివరణ ఇచ్చారు. ఈమేరకు అమెరికాలోని టెక్సాస్ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మోదీ ఆలోచనలు వేరు, తన ఆలోచనా విధానం వేరని రాహుల్ చెప్పారు. వాస్తవానికి కొన్ని విషయాల్లో ఆయన పట్ల తనకు సానుభూతి ఉందని అన్నారు. వినడానికి ఇది మీకు ఆశ్చర్యం కలిగించవచ్చు కానీ నిజం ఇదేనని, తనకు మోదీ అంటే ద్వేషం లేదని విద్యార్థులతో చెప్పారు. మోదీ వర్సెస్ రాహుల్ అంటూ పోల్చడం వంటి వాటితో ఎలాంటి ఉపయోగం ఉండదనేది తన అభిప్రాయమని రాహుల్ గాంధీ చెప్పారు. కాగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మూడు రోజుల పర్యటన కోసం అమెరికాకు వెళ్లారు. ఇందులో భాగంగా ఆదివారం డల్లాస్ లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ లో విద్యార్థులు, స్థానిక భారత సంతతి అమెరికన్లతో సమావేశమయ్యారు.

## కోల్‌కతా రేప్ కేసు విచారణలో న్యాయవాదికి సీజేఐ హెచ్చరిక



కోల్‌కతా :కోల్‌కతా వైద్యురాలి హత్యాచారం కేసు విచారణ సందర్భంగా తక్కువ స్వరంతో మాట్లాడాలని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) డీవై చంద్రచూడ్ ఒక న్యాయవాదిని హెచ్చరించారు. సీజేఐ చంద్రచూడ్, న్యాయమూర్తులు మనోజ్ మిశ్రా, జేబీ పార్దీవాలాతో కూడిన ధర్మాసనం సోమవారం కోల్‌కతా హత్యాచార ఘటనపై విచారణ జరిపింది.పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఈ సందర్భంగా వాదించారు. నేరానికి సంబంధించిన నిరసనల్లో రాళ్లు రువ్విన వీడియోలు, ఫోటోలు తమ వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. సిబల్ వంటి సీనియర్ న్యాయవాది కోర్టులో ఎలా ఈ ఆరోపణ చేస్తారని బీజేపీకి అనుబంధంగా ఉన్న న్యాయవాది కౌస్తవ్ బాగ్చీ ప్రశ్నించారు.దీనిపై సీజేఐ డీవై చంద్రచూడ్ స్పందించారు. 'మీరు కోర్టు వెలుపల గ్యాలరీని ఉద్దేశించి ప్రసంగించడానికి ప్రయత్నిస్తున్నారా? మిగతా..2లో

# పెంట్లవెల్లిలో జీరోమాఫీ..

## సీఎం బూటకపు మాటలకు ఇదే సజీవ సాక్ష్యం.

### రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్: రుణమాఫీ పూర్తి చేశామని గొప్పలు చెప్పుకున్న ముఖ్యమంత్రి మాటలు బూటకమని చెప్పడానికి సజీవ సాక్ష్యం.. నాగర్‌కర్నూల్ జిల్లాలోని పెంట్లవల్లి గ్రామమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామంలోని 499 మంది రైతుల్లో ఒక్కరంటే ఒక్కరికీ రుణమాఫీ కాకపోవడం పచ్చి మోసం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. డిసెంబర్ నుంచి ఆగస్టు 15 దాకా డెడ్‌లైన్లు పెట్టిన సీఎం నేటికీ వీరికి రుణమాఫీ ఎందుకు కాలేదో సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పావు శాతం కూడా మాఫీ చేయకుండా వంద శాతం అయిపోయినట్టు ఫోజులు కొట్టిన ముఖ్యమంత్రికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. ఇకనైనా వెంటనే పెంట్లవెల్లి రైతుల గోడు తీర్చాలని అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి సింగిల్ విండోలో 499 మంది రైతులు రుణాలు తీసుకుంటే ఏ ఒక్కరికీ రుణమాఫీ కాలేదు. మూడు విడతల్లో ఒక్క రైతుకు కూడా మాఫీ కాకపోవడంతో వారు ఆవేదన చెందారు. వినతులిచ్చినా, కార్యాలయం చుట్టూ తిరిగినా నెల రోజులుగా అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో పీఏసీఎస్ ముందు సోమవారం రైతులు ధర్నాకు దిగారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
బుధవారం - 11 - సెప్టెంబర్ - 2024

## నోరెళ్ల బెడుతారు,,! : మరో రికార్డు
# సృష్టించబోతున్న ఎలన్ మస్క్..

మొదటి పేజి తరువాయి

కలిగిన వ్యక్తిగా ఎలన్ మస్క్ రికార్డుల్లోకి ఎక్కనున్నట్లు ఇన్ ఫార్మా కనెక్ట్ అకాడమీ పేర్కొన్నది. ప్రతి ఏడాది మస్క్ ఆదాయం పెరుగుతున్న గణాంకాల ఆధారంగా ఈ అంచనా వేశారు. మస్క్ వార్షిక సంపద వృద్ధి సుమారు 109.88గా ఉన్నట్లు భావిస్తున్నారు. సోషల్ మీడియా వేదికైనటువంటి ఎక్స్ ప్లాట్ పామ్ యజమాని అయినటువంటి మస్క్ ప్రస్తుతం 237 బిలియన్ల డాలర్లతో ప్రపంచంలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా మొదటి స్థానంలో నిలిచారు. ఇప్పటివరకు ఎలన్ మస్క్.. ఆరు కంపెనీలకు ఫౌండర్ గా ఉన్న విషయం తెలిసిందే. ప్రముఖ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ అయినటువంటి టెస్లా, స్పేస్ ఎక్స్ దీంట్లో ఉన్నాయి. టెస్లా కంపెనీ మార్కెట్ విలువ 669.28 బిలియన్ డాలర్లుగా ఉంది. ఆ కంపెనీ విలువ ట్రిలియన్ డాలర్లకు వచ్చే ఏడాది చేరే అవకాశాలు భారీగా ఉన్నాయి.ప్రపంచ సంపన్నులల్లో ట్రిలియనీర్లు కాబోతున్న ఇతర వ్యాపారవేత్తలను కూడా అంచనా వేశారు. ట్రిలియనీరు క్లబ్ లో చేరనున్న వారిలో భారతీయ వ్యాపారి గౌతమ్ అదానీ సైతం ఉన్నట్లు తెలుస్తోంది. ఆ జాబితాలో ఎన్విడియా సీఈఓ జెన్ సెన్ హువాంగ్, ఇండోనేషియా మ్యాగ్నెట్ ప్రజోగో పంగెస్ట్ కూడా ఉన్నారు. 2028 వరకు ఈ ముగ్గురు ట్రిలియనీర్లు అయ్యే అవకాశం ఉన్నట్లు ఇన్ ఫార్మా కనెక్ట్ అంచనా వేసింది. ఫ్రెంచ్ వ్యాపారవేత్త, లూయిస్ ఓనర్ బెర్నార్డ్ అర్నాల్ట్ 2030 వరకు ట్రిలియనీరు అయ్యే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. 2012లో ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో ఎలన్ మస్క్ తొలిసారిగా కనిపించారు. అప్పుడు ఆయన ఆస్తి 2 బిలియన్ల డాలర్లు. అయితే, 2021లో తొలిసారి ఆయన ప్రపంచ కుబేరుల్లో బేజోస్ ను వెనక్కి నెట్టి ఫస్ట్ ప్లేస్ లో నిలిచాడు. 2022 డిసెంబర్ లో ఆయన కొన్నాళ్లు ఆ స్థానాన్ని కోల్పోయారు. మళ్లీ ఆర్నెళ్ల తరువాత ఫస్ట్ ప్లేస్ ఆక్రమించుకున్న విషయం తెలిసిందే.

## సుఖోయ్ ఇంజిన్‌ల కొనుగోలుకు ప్రభుత్వం ఆమోదం..
# ఒప్పందంపై సంతకం

మొదటి పేజి తరువాయి

కోరాపుట్ డివిజన్ లో తయారు చేస్తున్నారు. అందులో భాగంగా రక్షణ శాఖ రక్షణ రంగంలో స్వావలంబనను ప్రోత్సహించడంపై దృష్టి సారించింది. అందులో భాగంగా హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) నుంచి సుఖోయ్ -30 విమానాలకు సంబంధించిన 240 ఏఎల్-31 ఎఫ్ పీ ఏరో ఇంజిన్ ల కొనుగోలుకు రూ. 26 వేల కోట్లతో తాజాగా ఒప్పందం కుదిరింది. సుఖోయ్ -30 విమానాల ఫ్లీట్ కార్యాచరణ సామర్థ్యాన్ని నిర్వహించడానికి ఇవి వైమానికి దళ అవసరాలను తీర్చగలవని అధికారులు భావిస్తున్నారు. కాగా, ఈ ఒప్పందం ప్రకారం.. హెచ్ఏఎల్ సంవత్సరానికి 30 ఏరో ఇంజిన్లను సరఫరా చేస్తున్నది. ఈ విధంగా మొత్తం 240 ఇంజిన్ల సరఫరా వచ్చే 8 ఏళ్లలో పూర్తవ్వనున్నది. తద్వారా దేశ రక్షణ బలానికి ఈ ఒప్పందం కొత్త పుంతలు తొక్కుతుందడనంలో ఎటువంటి సందేహం లేదనే చెప్పాలి.ఇదిలా ఉంటే.. ఈ ఇంజిన్లు 54 శాతం కంటే ఎక్కువ స్వదేశీ కంటెంట్ ను కలిగి ఉంటాయి. వీటిని.. హెచ్ఏఎల్ లోని కోరాపుట్ డివిజన్ లో తయారు చేయనున్నారు. ఎస్‌యు-30 మార్క్ 1 అనేది భారత వైమానికి దళానికి చెందిన అత్యంత శక్తివంతమైన, వ్యూహాత్మకమైనటువంటి విమానాలల్లో ఇది ఒకటి. హెచ్ఏఎల్ ద్వారా ఈ ఏరో-ఇంజిన్ల సరఫరా భారత వైమానిక దళం యొక్క నిర్వహణ అవసరాలను తీర్చనున్నది. దీంతో, వారు తమ నిరంతర కార్యకలాపాలను కొనసాగించగలుగుతారు. అదేవిధంగా దేశ రక్షణ సంసిద్ధతను పటిష్టం చేసే వీలు ఉండనున్నది.

## ప్రకాశం బ్యారేజీ బోట్ల కేసులో ఇద్దరి అరెస్ట్
# - టీడీపీ, వైసీపీ పరస్పర విమర్శలు

మొదటి పేజి తరువాయి

నాలుగు బోట్లు ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టాయి. ఈ బోట్లలో మూడు కుక్కలగడ్డ ఉషాద్రికి చెందినవిగా పోలీసులు గుర్తించారు. ఉషాద్రితోపాటు, సూరాయపాలెంకు చెందిన కోమటి రెడ్డి రామ్మోహన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వీరిద్దరినీ విజయవాడ కోర్టులో హాజరుపరచనున్నారు. సెప్టెంబర్ 1న ప్రకాశం బ్యారేజీ కౌంటర్ వెయిట్లను నాలుగు పడవలు ఢీ కొట్టాయి. ఈ పడవలకు ఓ పార్టీ రంగులు వేసి ఉండడంతో అప్పట్లో అనుమానాలు వ్యక్తం అయ్యాయి. బోట్లు ఢీకొట్టడంతో...67, 69, 70 గేట్ల వద్ద సుమారు 17 టన్నుల కౌంటర్ వెయిట్లు ధ్వంసం అయ్యాయి. అయితే ఈ బోట్ల వాటి యజమానులు రాకపోవడంతో ఇరిగేషన్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పడవలు కొట్టుకురావడంలో యజమానుల నిర్లక్ష్యం ఉందని పోలీసులు గుర్తించారు. వాటిని ఉద్దేశపూర్వకంగా దిగువకు వదిలారా? ఏదైనా కుట్ర ఉందా? అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. మూడు పడవలకు వైసీపీ రంగులు ఉండడంతో ఆ పార్టీ నేతల ప్రమేయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు.పడవల ఘటనపై టీడీపీ, వైసీపీ విమర్శలు చేసుకుంటున్నాయి. ఆ పడవల యాజమానులలో ఒకరైన కోమటి రెడ్డి రామ్మోహన్ మీ వాడే , కాదు మీ వాడే అంటూ వైసీపీ, టీడీపీ ట్విట్టర్ వార్ చేస్తున్నారు. ఇరు పార్టీల నేతలతో రామ్మోహన్ ఉన్న ఫొటోలను షేర్ చేస్తున్నాయి. బోట్లు కొట్టుకొచ్చిన ఘటనలో కుట్రకోణం ఉందని టీడీపీ ఆరోపిస్తుంటే, వరదల సహాయ చర్యల్లో ప్రభుత్వం విఫలం అయ్యిందని, వాటి నుంచి డైవర్ట్ చేసేందుకు బోట్ల నాటకం ఆడుతున్నారని వైసీపీ విమర్శిస్తుంది.ప్రకాశం బ్యారేజీ వద్ద దెబ్బతిన్న గేట్లకు మరమ్మతులు పూర్తయ్యాయి. మూడు గేట్ల వద్ద భారీ కౌంటర్ వెయిట్లును ఏర్పాటు చేశారు. 67, 69,70 గేట్ల వద్ద దెబ్బతిన్న కౌంటర్ వెయిట్ల వద్ద ఇంజినీర్లు మరమ్మతులు పూర్తి చేశారు. దెబ్బతిన్న కౌంటర్ వెయిట్ల స్థానంలో స్టీల్‌తో తయారుచేసిన భారీ కౌంటర్ వెయిట్లను ఇంజినీర్లు బిగించారు. ఇరిగేషన్ చీఫ్ అడ్వైజర్ కన్నయ్య నాయుడు సూచనలతో కౌంటర్ వెయిట్లు ఏర్పాటు పూర్తి చేశారు. బెకెమ్ ఇన్ ఫ్రా సంస్థ గేట్ల మరమ్మతులు చేపట్టింది. ఐదు రోజులు రేయింబవళ్లు పనిచేసిన సిబ్బంది, ఇంజినీర్లు, అధికారులను గేట్ల మరమ్మతులు పూర్తి చేశారు.సీఎం చంద్రబాబు సహకారం, ప్రోత్సాహం పనులు వేగవంతంగా పూర్తి చేశామని కన్నయ్య నాయుడు తెలిపారు. గేట్లు మరమ్మతు పనులు పూర్తి చేశామని, ఆ మూడు గేట్లు సమర్థవంతంగా పనిచేస్తున్నాయన్నారు. రైతులకు నష్టం జరగకూడదనే రేయింబవళ్లు కష్టపడి పనిచేసి పూర్తి చేశామన్నారు. విరిగిపోయిన కౌంటర్ వెయిట్ తొలగిచామన్నారు. రేపు బోట్లు తొలగింపు ప్రక్రియ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.

## భారీ ఆఫర్.. ఎలక్ట్రానిక్ వస్తువులకు
# ఉచితంగా సర్వీస్ సేవలు..

మొదటి పేజి తరువాయి

భారీ వర్షాలు, వరదలు తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. భారీగా వరదలు ముంచెత్తడంతో బాధితులు సర్వం కోల్పోయి రోడ్డున పడ్డారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు వారిని ఆదుకునే పనిలో నిమగ్నమయ్యాయి. ఇటు రాజకీయ నాయకులు, సినీ నటులు, వ్యాపార వేత్తలతోపాటు పలువురు ప్రముఖులు వరద బాధితులకు తమకు తోచిన విధంగా సాయం చేస్తున్నారు. ఇటు రెండు తెలుగు రాష్ట్రాల సీఎం సహాయ నిధికి మనీని ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ.. ఎల్జీ సంస్థ కూడా వరద బాధితులకు సాయం చేసేందుకు ముందుకు వచ్చింది. వరద బాధితులకు ఉచిత సేవలు అందిస్తామంటూ ప్రకటించింది.ఇందుకు సంబంధించి ఇతర మీడియాలో వచ్చిన కథనాల ప్రకారం పూర్తి వివరాల్లోకి వెళితే.. తెలుగు రాష్ట్రాల్లోని విజయవాడ, ఎన్టీఆర్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వరద భారీగా ముంచెత్తడంతో ఇళ్లలోని టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పాడైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వారికి ఉచిత సేవలు అందించేందుకు ప్రముఖ ఎల్జీ ఎలక్ట్రానిక్ సంస్థ ముందుకువచ్చింది. వరద నీటిలో తడిచిన ఎల్జీ ఎలక్ట్రానిక్స్ వస్తువులకు ఉచితంగా సర్వీస్ అందిస్తామని స్పష్టం చేసింది. అదేవిధంగా స్పేర్ పార్టులపై 50 శాతం డిస్కౌంట్ కూడా ఇస్తామంటూ వెల్లడించింది. వరద బాధితులు తమ ఎల్జీ వస్తువులు పాడైతే తమను సంప్రదించాల్సిందిగా సదరు సంస్థ కోరింది. దీంతో వరద బాధితులకు కొంత ఊరట లభించనున్నది.

## బుడమేరుకు మళ్లీ వరద..
# ఆ ప్రాంతాలకు మళ్లీ ముంపు ముప్పు

మొదటి పేజి తరువాయి

విజయవాడలో బుడమేరు పరివాహక ప్రాంతాలకు హై అలర్ట్ జారీ చేశారు. కృష్ణా ఇరిగేషన్ సర్కిల్ అధికారులు ఆదివారం అర్ధరాత్రి అత్యవసర హెచ్చరికలను జారీ చేశారు. దీంతో సోమవారం తెల్ల వారుజాము నుంచి పోలీసులు, రెవిన్యూ అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. సెప్టెంబర్ 8వ తేదీ ఆదివారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో బుడమేరుకు వరద నీరు వచ్చి చేరుతోంది. పరీవాహక ప్రాంతంలో నిరంతరంగా మరియు భారీ వర్షాలు కురుస్తుండటంతో పాటు క్యాచ్‌మెంట్ ఏరియాలో భారీ వర్షపాతం అంచనా వేసినందున, బుడమేరు నదికి ఎప్పుడైనా భారీ మరియు ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని ఇరిగేషన్ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.ప్రస్తుతం, వెలగలేరు రెగ్యులేటర్ 2.7 అడుగుల ఎత్తులో నీరు ఉంది. బుడమేరు డైవర్షన్ ఛానల్‌కు గండ్లు పడటం, వరద ముంపు ముంచెత్తడం వంటి ఘటనల నేపథ్యంలో మరోసారి వరద వస్తుందని అంచనా వేస్తున్నారు. బుడమేరు ప్రవాహాన్ని దిగువకు విడుదల చేయాల్సి ఉండటంతో ముందే అలర్ట్ జారీ చేశారు. బుడమేరు ప్రవాహం ఏడు అడుగుల ఎత్తుకు చేరుతుందని అంచనా వస్తున్నారు.వరద దిగువకు విడుదల చేస్తే బుడమేరు పక్కనే ఉన్న ఈలప్రోలు, రాయనపాడు, గొల్లపూడి, జక్కంపూడి కాలనీ, సింగ్ నగర్, గుణదల, ఎన్టీఆర్ జిల్లా రామవరప్పాడు తదితర ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఇరిగేషన్ అధికారులు హెచ్చరించారు.వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను తక్షణమే తరలించి, అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని, సంబంధిత అధికారులు మరియు ప్రజలందరినీ అప్రమత్తం చేయాలని ఇరిగేషన్ అధికారులు హెచ్చరించారు. తాజా హెచ్చరికల నేపథ్యంలో ఉదయం నుంచి పోలీసులు, రెవిన్యూ యంత్రాంగం అయా ప్రాంతాల్లో వరద హెచ్చరికలతో ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# మా డిమాండ్ నెరవేర్చితే
# మోదీ ఎంచుకున్న లక్ష్యానికి సహకరిస్తాం



మొదటి పేజి తరువాయి

బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్ బడ్జెట్ రుణాలు కూడా ఉన్నాయన్నారు. గత పదేళ్లలో మౌలికవసతుల కోసం ప్రభుత్వం పెద్ద మొత్తంలో అప్పులు చేసిందన్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని, వడ్డీని చెల్లించడానికి వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ చెల్లింపులు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపుతుందని వాపోయారు. అందుకే రుణాల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర సహకారం అవసరమన్నారు. రుణాన్ని రీస్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని లేదా అదనపు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్ అని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలుస్తున్నామని తెలిపారు. దేశంలోనే వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతోందన్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను 50 శాతానికి పెంచాలని అన్ని రాష్ట్రాల తరఫున డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో తెలంగాణ వంతు బాధ్యతను నెరవేరుస్తామన్నారు.

ప్రజాభవన్ లో 16వ ఆర్థిక సంఘం సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి..

ప్రజాభవన్ లో 16వ ఆర్థిక సంఘం సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. దేశంలోనే తెలంగాణ యంగెస్ట్ స్టేట్ అన్నారు. మా రాష్ట్రాన్ని ది ఫ్యూచర్ స్టేట్ గా పిలుస్తున్నామన్నారు. దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం అన్నారు. మన దేశాభివృద్ధి లో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ ఆర్థికంగా తెలంగాణ అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని తెలిపారు. భారీ రుణ భారం తెలంగాణకు సవాల్ గా మారిందన్నారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రుణ భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుంది. ఇందులో బడ్జెట్ రుణాల తో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు ఉన్నాయన్నారు. గత పదేళ్లలో ప్రభుత్వం భారీ గా అప్పులు తీసుకుంది. రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితిని తీసుకొచ్చిందని తెలిపారు. రుణాలు, వడ్డీ చెల్లింపులు ఇప్పుడు సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేందుకు మాకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వండి.. లేదా మాకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలన్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41% నుంచి 50%కి పెంచండి. అన్ని రాష్ట్రాల తరపున ఈ డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నామన్నారు. ఈ డిమాండ్ ను మీరు నెరవేర్చితే.. దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ ఎంచుకున్న లక్ష్య సాధనకు మేం సంపూర్ణంగా సహకరిస్తాం. తెలంగాణను మేం ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామన్నారు. తెలంగాణకు తగినంత సహాయం అందించండి. దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మా వంతు బాధ్యతను నేరవేరుస్తామన్నారు. ఫిస్కల్ ఫెడరలిజాన్ని బలోపేతం చేయడంలో మీ మద్దతు కోరుతున్నామన్నారు. తెలంగాణ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు మీ సిఫారసులు ఉపయోగపడతాయని మేం నమ్ముతున్నామన్నారు.

# ఆయనకు కొంచెం తిక్కుంది.. ఆ తిక్కకు లెక్కలేదు. ప్రపంచానికి షాక్ ఇచ్చిన నార్త్ కొరియా

తాజాగా ఉరిశిక్షలు ఇలా కూడా వేస్తారా అనేదానికి మరో ఎగ్జాపుల్ ఇచ్చారు. ఇంతకీ ఏంటా దేశం..? ఎవరా అధినేత? ఆయన తిక్కేంటీ అంటారా?ఉత్తర కొరియా సుప్రీం లీడర్ కిమ్ జోంగ్ ఉన్ గురించి స్పెషల్ గా మాట్లాడుకోవాల్సిన అవసరం లేదు.. ఆయన ఏది చేసిన సంచలనమే. తన మొండి వైఖరి గురించి వరల్డ్ వైడ్ గా మాట్లాడుకుంటునే ఉంటారు. అగ్రరాజ్యం అమెరికాతోనే ఢీ అంటే ఢీ అంటూ యావత్ ప్రపంచాన్నే నివ్వెరపోయేలా చేశాడు. అందుకే ఉత్తరకొరియాకు మిత్ర దేశాలకంటే, శత్రువులే ఎక్కువ. అందుకే ఆ దేశం మరో భూమి మీదనే ఉన్న మరొక ప్రపంచంగా పిలుస్తారు జనం. అక్కడి నుంచి ఏ విషయం లీకైనా జనం ఆసక్తిగా చూస్తారు. ఎందుకంటే అవి అంత వింతగా ఉంటాయి. తాజాగా ఆయన తీసుకున్న ఓ నిర్ణయం మరోసారి ఆయన మూర్ఖత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఆ న్యూస్ ప్రపంచానికి ఒక్కసారిగా షాకిచ్చింది.ప్రస్తుతం నియంత ఎవరు అంటే వెంటనే ఉత్తర కొరియా దేశాధ్యక్షుడు కింగ్ కిమ్ జోంగ్-ఉన్ గుర్తుకొస్తాడు. అలనాటి హిట్లర్ పాలనకు ఏ మాత్రం తగ్గని విధంగా రకరకాల రూల్స్.. శిక్షలతో దేశాన్ని పాలిస్తున్నాడు. అయితే ప్రస్తుతం చాలా దేశాలలో నేరాలకు ఉరి శిక్ష విధించడం కంటే జీవిత జైలు శిక్షను అమలు చేస్తున్నారు. చాలా తీవ్రమైన నేరం అనుకుంటేనే మరణశిక్ష విధించబడుతుంది. అదే సమయంలో చాలా దేశాల్లో మరణశిక్షను రద్దు చేశారు కూడా. అయితే తాజాగా ఉత్తర కొరియా దేశంలో తమ దేశ అధికారులకు మరణశిక్షను విధిస్తున్నట్లు ప్రకటించింది. ప్రపంచానికి ఒక్కసారిగా షాక్ ఇచ్చింది.ఇది నార్త్ కొరియా..ఈ దేశం పేరు వింటే చావు అందరి గుండెల్లో వణుకు పుట్టాల్సిందే.. అక్కడ రూల్స్ అలాంటివి మరి.. ఎందుకంటే అది మన భూమి మీదనే ఉన్న మరొక ప్రపంచం. అక్కడి జనాలకు ప్రపంచంలో ఏం జరుగుతున్న సంబంధం ఉండదు. అంతర్జాతీయ వార్తలపై కూడా అవగాహన ఉండదు. కేవలం వారికి అక్కడి అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్.. అతని కుటుంబ సభ్యుల గురించి మాత్రమే తెలుసు. వాళ్లే వారికి దేవుళ్లు.. మరి అలాంటి రాజు రాజ్యాన్ని ఎలా పాలించాలి.. ప్రజలకు బిడ్డలా చూసుకోవాలి.. కానీ కిమ్ అలా కాదు.. తప్పు చేస్తే ఊరితీస్తాడు.అది సామాన్యులైనా.. ఫ్యామిలీ మెంబర్స్ అయినా.. ఇంకెవరైనా.. ప్రపంచం మొత్తం ఒకెత్తు అయితే.. ఉత్తర కొరియాలో కిమ్ పోకడలు మాత్రం మరో ఎత్తు. పాలనలోనే కాదు.. ఆయన పెట్టే రూల్స్ కూడా వెరైటీనే .. ఎంత వెరైటీ అంటే సాధారణంగా ఎవరైనా అధికారులు సరిగ్గా పనిచేయకపోతే ప్రభుత్వ అధినేత ఏం చేస్తారు. మహా అయితే బీపీ తెచ్చుకుని అరుస్తారు. ఇంకా కోపం ఉంటే వారి ప్రమోషన్లు ఆపేస్తారు. ఇంకా చెప్పాలంటే వారి ఇంక్రిమెంట్లు ఆపేస్తారు. వారిని సస్పెండ్ చేస్తారు. లేదా.. ఏదో మూల ప్రాంతానికి బదిలీ చేస్తారు. ఇలా ఏదో ఒక రకంగా వారిపై చర్యలు ఉంటాయి. నేరుగా ఉరితీయడమే. ఉత్తర కొరియా నియంత పాలకుడు. కిమ్ అదే పని చేశారు.నార్త్ కొరియాలో ఇటీవల భారీ వరదలు వచ్చాయి. ఆ వరదలు అలాంటి ఇలాంటి వరదలు కాదు. అసాధారణ రీతిలో వచ్చాయి. కొండ చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో సుమారుగా 4వేల మందికి పైగా మరణించారు. 15 వేల మంది నిరాశ్రయులయ్యారు. ఊర్లుకు ఊర్లు నీట మునిగాయి. మొత్తంగా వరదల వల్ల ప్రాణ నష్టాన్ని నివారించడంలో అక్కడి ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారు.మామూలుగా మన బెజవాడలో వరదలు వస్తే ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలిసిందే.. ప్రజలను కాపాడుకునేందుకు వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు మానవ దృక్పథంతో స్పందించారు.. ? చూస్తూనే ఉన్నాం. అయితే బెజవాడలో వచ్చిన వరదలు కంటే 30 రెట్లు ఎక్కువ స్థాయి వరదలు ఉత్తర కొరియాకు వచ్చి పలు పట్టణాలను గ్రామాలను ముంచి వేశాయి. ఆ వరదల్లో చాలామంది చనిపోయారు.కిమ్ కూడా ప్రజలకు కష్టాలు వస్తే స్పందించాలని అనుకుంటున్నారు. అందుకే వరద బాధిత ప్రాంతాల్లో పడవ వేసుకుని మరి పర్యటించారు. మరికొన్ని ప్రాంతాల్లో బురద నీటిలో నడుచుకుంటు వెళ్లారు. వారి సాధక బాధలు చూసి మనోవేదనకు గురయ్యారు. కిమ్ కూడా చాలా బాధపడ్డారు. ఆఖరికి కిమ్ ఇందులో కూడా ఎవరో ఒకరిని బలి చేయాల్సిందే అని డిసైడ్ అయిపోయారు. వరదల్ని ఆపలేకపోయారని ప్రజలు కిమ్ పై నిందలు వేయలేరు.. కానీ కిమ్ ఏకంగా 30 మందికి పైగా అధికారులను వరదలకు కారణంగా తేల్చారు. మామూలుగా అయితే వారిని ఉద్యోగాల నుంచి తీసేయటమో.. లేదా వారి ఇంక్రిమెంట్లు ఆపటం పనిష్మెంట్ గా చేస్తూ ఉంటారు. కానీ కిమ్ అలా చేయలేదు.. వారిని ఉరితీయాలని నిర్ణయించుకున్నారు. ప్రజలకు చెప్పకపోయినా నష్టం ఏమీ లేదు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై నార్త్ కొరియా అదికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఏకంగా నేరుగా ఉరి తీయబడ్డారు. అది కూడా ఒక్కరు కాదు ఇద్దరు కాదు 30 మంది అధికారులు ఉరి శిక్షను అనుభవించారు. మరణశిక్ష విధించిన అధికారుల వివరాలను కూడా అక్కడి మీడియా వెల్లడించలేదు. అయితే ఉత్తరకొరియాలో ఇలాంటి కఠినమైన రూల్స్ కొత్తవేమీ కాదు. చాలాసార్లు ఇలాంటి రూల్స్ అమలు చేశారు అక్కడి అధ్యక్షులు కిమ్. సొంత బాబాయినే వదలలేదు ఆయన.నిజానికి కరోనా సంక్షోభం నుంచి ఉత్తరకొరియా అధికారులను ఉరి తాస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. సరిగ్గా పని చేయకపోతే నేరుగా ఉరిశిక్ష విధిస్తున్నారు. కరోనా రాకముందు ప్రతి సంవత్సరం 10 మందిని ఉరి తీసేవాళ్లు.. కానీ ఇప్పుడు మాత్రం 100 మందికి పైగా ఉరి తీస్తున్నారట. వింతవింత ఆంక్షలు, నిబంధనలతో ఎప్పుడూ కిమ్ వార్తల్లో ఉంటారు. ఇక కిమ్ పైశాచికత్వం సాధారణంగా ఉండదనేది బహిరంగ రహస్యం. కిమ్ తనకు ఎదురొచ్చిన వారు ఎవరైనా సరై చెపడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకు మంచి ఉదాహరణ తన తండ్రి మరణించిన తర్వాత ఉత్తరకొరియా బాధ్యతల చేపట్టాలని కిమ్ బావ జాంగ్ సాంగ్ తైక్ భావించారు. ఆ ఆలోచన వచ్చినప్పుడే ఆ ఆలోచనతో పాటు ఆయన్ను కూడా అత్యంత కిరాతకంగా అంతమొందించారట కిమ్. ఆ సమయంలో జాంగ్ సాంగ్ తైక్ వర్గం కిమ్ పై తీవ్ర వ్యాఖ్యలు చేసింది.కిమ్ కు నచ్చని వారు ఎవరైనా సరై పాతాళానికి వెళ్లాల్సిందే అని అతని స్నేహితులు చెబుతుంటారు. ఈ క్రమంలోనే గతంలో అవినీతి ఆరోపణల కారణంగా సొంత మామ జాంగ్ సంగ్‌కి కూడా కిమ్ జాంగ్ మరణ శిక్ష విధించారు. కుక్కల బోనులోకి పంపించి అతన్ని హత్య చేయించారు. అక్కడి మీడియా కూడా జాంగ్ సంగ్ ను కుక్క కంటే అధ్వాన్నమైనవాడిగా అభివర్ణించింది. ఆ తర్వాత తన సోదరుడు కిమ్ జోంగ్ నామ్ ను సైతం కిమ్ విషం పెట్టి హత్య చేయించారు. కౌలాలంపూర్ లో జరిగిన ఈ హత్య ప్రపంచాన్నే నివ్వెరపరిచింది.ఇలా ఒక్కటేమిటి చివరికి ప్రత్యర్థి దేశం ప్రోగ్రామ్స్ చూసిన కిమ్ కి కోపమే. దక్షిణ కొరియా డ్రామా సిరీస్ లను చూసినందుకు30 మంది టీనేజర్లకు ఉత్తర కొరియా ఉరిశిక్ష అమలు చేసిందని దక్షిణ కొరియా మీడియా పేర్కొంది. ఇంతకు ముందు కరోనా టైంలో ఉత్తర కొరియా ను బందీ చేశాడు కిమ్. బయట దేశాల నుంచి రాకపోకలు, నార్త్ కొరియా వాళు బయటకు వెళ్లకుండా కఠినంగా వ్యవహరించారు. కానీ ఓ దంపతులు మాత్రం పిల్లాడితో దేశం నుంచి వెళ్లేందుకు ప్రయత్నించారు. బ్యాంకాక్ బోర్డర్ వద్దకు చేరుకున్నారు.నార్త్ కొరియా నుంచి బ్యాంకాక్ బోర్డర్ లోకి వెళ్తుండగా బోర్డర్ వద్దనుండే సిబ్బంది వారిని పసిగట్టి బంధించారు. ఎందుకు బోర్డర్ దాటేందుకు ప్రయత్నించారని అడుగగా.. అసలు విషయం చెప్పారు. కానీ నార్త్ కొరియా సిబ్బంది వారి మాటలను నమ్మలేదు. బోర్డర్ దాటేందుకు ప్రయత్నించి నేరం చేశారంటూ నిందించి వారికి ఉరిశిక్ష విధించారు. ఆ బాలుడు మైనర్ కావడంతో అతడిని మాత్రం హెూమ్ కు తరలించారు. ఇలా ఏ తప్పు చేయని వారిని ఉరితీసిన నార్త్ కొరియా విమర్శలను ఎదుర్కొంటోంది. పాపం ఆ దంపతులు ఏ తప్పు చేయకపోయినా తనువు చాలించారు. ఇలా బయటికి రాని ఎన్నో ఘటనలున్నాయి. దీనిపై దేశంలోనే కాదు.. అంతర్జాతీయ సంస్థలు మండిపడుతున్నాయి. కానీ కిమ్ మాత్రం ఇవేం పట్టించుకోకుండా అయినా కిమ్ మాత్రం తాను చేసిన పనిని సమర్థించుకుంటున్నారు. ఇది మాత్రం దుర్మార్గమైన చర్యగా ప్రజలు అభివర్ణిస్తున్నారు.

## చంద్రబాబు ప్రభుత్వం వీఆర్వోపై
# క్రమశిక్షణా చర్యలు

విజయవాడ : వరద బాధితులకు ఏపీ ప్రభుత్వం అండగా నిలబడి, వారికి ఉచితంగా సరుకులు పంచింది. మరోవైపు ప్రకాశం బ్యారేజీ వద్ద దెబ్బతిన్న గేట్లకు కౌంటర్ వెయిట్స్ సైతం అమర్చారు. విజయవాడను ముంచిన బుడమేరు గండ్లను సైతం రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిదక చర్యలు చేపట్టి పూడ్చింది. కానీ విజయవాడలో ఓ వీఆర్వో చేసిన పనికి అంతా షాకయ్యారు. తమకు ఆహారం, నీళ్లు రావడం లేదని వరద బాధితుడు ప్రశ్నించడంతో ఆవేశానికి లోనైన వీఆర్వో జయలక్ష్మీ అతడిని చెంపదెబ్బ కొట్టింది. ఈ ఘటనపై స్పందించిన చంద్రబాబు ప్రభుత్వం వీఆర్వోపై క్రమశిక్షణా చర్యలు చేపట్టింది. వీఆర్వో జయలక్ష్మీని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన ఆమెకు షాకాజ్ నోటీసులు జారీ చేశారు.విజయవాడలో వరద బాధితులపై మహిళా వీఆర్వో చెలరేగిపోయింది. తమ వీధిలో మంచినీరు, ఆహారం అందలేదని ప్రశ్నించినందుకు ఓ వ్యక్తి చెంప పగలగొట్టింది జయలక్ష్మీ. అక్కడితో ఆగకుండా పోలీసుల ముందే చెప్పరాని పదాలు వాడుతూ బాధితుడిని దుర్భాషలాడింది. బాధితుడు తనను ప్రశ్నిస్తుంటే ఫోన్ లో రికార్డ్ చేసి బెదిరింపులకు దిగింది. అయితే వరద సాయం అడిగితే చెయ్యి చేసుకోవడం ఏంటని బాధితుడితో పాటు స్థానికులు జరిగిన ఘటనతో ఒక్కసారిగా షాకయ్యారు. తమకు ఆహారం, మంచినీళ్లు లేవని అడిగితే వారికి సహాయక చర్యలు చేపట్టాల్సింది పోయి, ఓ వ్యక్తిపై మహిళా అధికారిణి దుర్భాషలాడుతూ చెయ్యి చేసుకోవడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీఆర్వో జయలక్ష్మీపై చర్యలు తీసుకోవాలని బాధితుడు, స్థానికులు డిమాండ్ చేశారు. ఘటనపై ఏపీ ప్రభుత్వం స్పందించింది. వరద బాధితుడిపై దురుసుగా వ్యవహరిస్తూ చెయ్యి చేసుకున్నందుకు ఆమెను విధుల నుంచి తప్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.వరద బాధితులకు ప్రభుత్వం, అధికారులు అండగా ఉండాలని సీఎం చంద్రబాబు ఇదివరకే సూచించారు. కానీ కొన్నిచోట్ల అవాంఛనీయ ఘటనలు జరగుతున్నాయి. బాధితులతో సంయమనంగా వ్యవహరించి, వారికి సర్దిచెప్పడంతో పాటు సహాయక చర్యలు ముమ్మరం చేయాలన్నారు చంద్రబాబు. వరద బాధితులకు సహాయం చేయడంలోగానీ, వరద పరిస్థితులపైగానీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని అధికారులతో పాటు మంత్రులను సైతం ఇదివరకే చంద్రబాబు హెచ్చరించారు. కానీ కొందరు ఉద్యోగుల తీరు మారకపోవడంపై ప్రభుత్వం సీరియస్ అయింది.సీఎం చంద్రబాబు విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాలైన ఊర్మిళానగర్, భవానీపురం ప్రాంతంలో సోమవారం పర్యటించారు. బాధితులను పరామర్శించడంతో పాటు ప్రభుత్వం నుంచి అందుతున్న సాయంపై ఆరా తీశారు. వరద బాధితులను అడిగి వారి కష్టాలు తెలుసుకున్నారు. ప్రజల కష్టాలు తీర్చేందుకు ఏపీ ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డుతోందని, మంత్రులు, అధికారులు ఇంకా బురదలోనే పనిచేస్తూ.. సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు.

## కోల్‌కతా రేప్ కేసు విచారణలో
# న్యాయవాదికి సీజేఐ హెచ్చరిక

మొదటి పేజి తరువాయి

గత రెండు గంటలుగా మీ తీరు గమనిస్తున్నాను. మీరు ముందుగా మీ పిచ్‌ని తగ్గించగలరా? ప్రధాన న్యాయమూర్తి మాట వినండి, మీ పిచ్‌ని తగ్గించండి. మీరు మీ ముందు ముగ్గురు న్యాయమూర్తులను ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. వీడియో కాన్ఫరెన్సింగ్ ప్లాట్‌ఫారమ్‌లో ఈ కార్యక్రమాలను చూస్తున్న ప్రేక్షకులను ఉద్దేశించి కాదు.' అని సీజేఐ అన్నారు.ఈ మేరకు విచారణ సందర్భంగా లాయర్ గొంతు తగ్గించాలని సీజేఐ చంద్రచూడ్ హెచ్చరించారని ఎన్‌డీటీవీ పేర్కొంది. తర్వాత న్యాయవాది బాగ్చీ కోర్టుకు క్షమాపణలు చెప్పారు. విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. పలువురు లాయర్లు ఏకకాలంలో వాదించడం అలవాటు లేదన్నారు. 'ఒకే సమయంలో 7-8 మంది వాదించుకునే ఈ రకమైన న్యాయవాదం నాకు అలవాటు లేదు.' అని సీజేఐ అన్నారు.సోమవారం నాటి విచారణ సందర్భంగా వైద్యురాలిపై అత్యాచారం, హత్య తర్వాత కొనసాగుతున్న వైద్యుల నిరసనపై భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ మాట్లాడారు. వృత్తిపరమైన విధులకు ఆటంకం కలిగించేలా నిరసనలను అనుమతించబోమని అన్నారు. నిరసన తెలిపిన వైద్యులు విధుల్లో చేరకపోతే, వారిపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం క్రమశిక్షణా చర్యలు తీసుకోకుండా అడ్డుకోలేమని పేర్కొంది.కోల్‌కతాలోని ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఆగస్టు 9న జరిగింది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. తర్వాత ఈ కేసును సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించింది.

# పెరిగిన గోదావరి..

మొదటి పేజి తరువాయి

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. సోమవారం ఉదయం 6 గంటలకు 25.3 అడుగులున్న నీటిమట్టం.. సాయంత్రం 6 గంటలకు 29.6 అడుగులకు చేరింది. మంగళవారం తొలి ప్రమాద హెచ్చరిక 43 అడుగులకు చేరుకునే అవకాశాలున్నట్లు సమాచారం. జిల్లాలో కురుస్తున్న వర్షాలతో గత రెండ్రోజుల నుంచి సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో లక్ష టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది. ఇక సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 78 మండలాల్లో 1 నుంచి 6 సెంటీమీటర్ల మధ్య వర్షపాతం నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కాగా, కృష్ణా, గోదావరి బేసిన్ ప్రాజెక్టులకు నిలకడగా వరద వచ్చిచేరుతోంది. సోమవారం ఆల్మట్టి ప్రాజెక్టుకు 94 వేల క్యూసెక్కులు, నారాయణపూర్ ప్రాజెక్టుకు 65 వేలు, జూరాల ప్రాజెక్టుకు 2.05 లక్షలు, తుంగభద్రకు 34 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 2.54 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా... 2.27లక్షల క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. నాగార్జునసాగర్‌కు 2.04 లక్షల క్యూసెక్కులు ఉండగా.. 1.37లక్షల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో నమోదైంది. గోదావరి బేసిన్‌లోని శ్రీరాంసాగర్‌కు 42 వేలు, శ్రీపాద ఎల్లంపల్లికి 1.37 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో చేరుతోంది. మేడిగడ్డ బ్యారేజీకి 3.51 లక్షల క్యూసెక్కులు, సమ్మక్కసాగర్ (తుపాకులగూడెం)కు 6.37 లక్షలు, దుమ్ముగూడెంకు 3.58 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది.

నేడు, వర్షాలు..


రాష్ట్రంలో బుధవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. చాలా జిల్లాల్లో గంటకు 30-40 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. ఆయా జిల్లాలకు యెల్లోఅలెర్ట్ జారీ చేసింది.

## ఆ రోజు ప్రజలు నా వెంట ఉన్నారు... వారి కోసం జీవితాన్ని అంకితం చేసి పని చేస్తాను: చంద్రబాబు

**గత ఏడాది తనను అక్రమంగా అరెస్ట్ చేసిన రోజున ప్రజలు తన వెంట ఉన్నారన్న సీఎం**

**తొమ్మిది రోజులుగా ప్రజల మధ్య బస్సులోనే ఉన్నానన్న చంద్రబాబు**

**అధిక వర్షాలు, గత పాలకుల పాపాలు విజయవాడకు శాపంగా మారాయని ఆవేదన**



అమరావతి: గత ఏడాది ఇదే రోజున నాటి వైసీపీ ప్రభుత్వం తనను అక్రమంగా అరెస్ట్ చేసిందని, ఆ రోజు ప్రజలంతా తన వెంటే నిలిచారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తనపై అంతటి ఆదరణ చూపిన ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసి పని చేస్తానన్నారు. ఈ రోజు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన చంద్రబాబు ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ... ప్రజలకు కష్టం వస్తే తొమ్మిది రోజులుగా వారి మధ్య... బస్సులోనే ఉన్నానన్నారు. వారి మధ్యే ఉంటూ వారి కోసం పని చేస్తానని వ్యాఖ్యానించారు. అధిక వర్షాలు, గత పాలకుల పాపాలు ఇప్పుడు విజయవాడ ప్రజలకు శాపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. బుడమేరు నుంచి కొల్లేరుకు నీరు వెళ్లకుండా కబ్జా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సర్వశక్తులు ఒడ్డి ప్రజలను కొంత వరకు ఆదుకున్నట్లు చెప్పారు. ముంపు ప్రాంతాల్లో హెలికాప్టర్లు, డ్రోన్ల ద్వారా ఆహారం సరఫరా చేసినట్లు చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించి ప్రజలకు అండగా నిలుస్తామన్నారు. తాము ఇంత చేస్తుంటే వైసీపీ నేతలు మాత్రం తమపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. అయినా తనకు వచ్చిన ఇబ్బంది లేదని... తనకు ఏడు లక్షల మంది వరద బాధితుల కష్టాలే కనిపిస్తున్నాయన్నారు. వరద ప్రాంతాల్లో వాలంటీర్లు, సచివాలయ సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. వరద ప్రాంతాల్లోని ఇళ్లలో వస్తువులన్నీ పాడైపోయినట్లు చెప్పారు

# తెలంగాణలో బిజెపి జెండా ఎగరడం ఖాయం!!

## కోరుట్ల నియోజకవర్గ బీజేవైఎం కన్వీనర్ గా పన్నాల రాఘవరెడ్డి..





మెట్ పల్లి,(గౌతమ్ న్యూస్): కోరుట్ల నియోజకవర్గ బీజేవైఎం కన్వీనర్ గా పన్నాల రాఘవరెడ్డిని నియమించారు. ఎన్నికైన సంధర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణకి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రెంటం జగదీష్ కి, కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుకేందర్ కి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేందర్ రెడ్డికి, బీజేపీ మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్ కి, బీజేవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనీకెలా నవీన్ కి, బీజేవైయం మెట్ పల్లి మండల అధ్యక్షుడు పీసు రాజేందర్, బీజేవైయం జిల్లా నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభాకర్, కంచ వీరయ్య కుటుంబలని పరామర్శించి

### చేరి 50 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర సామాగ్రి అందజేసిన గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా కేసముద్రం పట్టణం జమలాపురం గ్రామంకి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది. ఈదుల ప్రభాకర్ తండ్రి ఈదుల కొమురయ్య మృతిచెందాగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి కుటుంబ సభ్యులు మృతుని భార్య పద్మ,కుమారులు ప్రభాకర్, యాకన్న,వెంకటేష్, కూతురు రజితలను పరామర్శించి మృతుడు కొమురయ్య



దశదినకర్మకు 50 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేశారు. ఉప్పరపల్లి గ్రామం- కేసముద్రం మండలం ఐఎన్టీయూసి జిల్లా కార్యదర్శి కంచె వెంకన్న కుటుంబానికి పరామర్శ కంచ వీరయ్య మరణం బాధాకరం-సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్. ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కంచ వీరయ్య మరణించిగా వారి ఇంటికి వెళ్లి వారి కుమారులు ఎం సిపిఐ యు జిల్లా పార్టీ కార్యదర్శి కంచ వెంకన్న, బీరయ్యలను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించి, మా సహాయ సహకారాలు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎర్రంశెట్టి అశోక్, సాయి గౌడ్, కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్,మాజీ వార్డు సభ్యులు బాలు, విజయ్, భూక్య, ఎల్ఐసి ఉప్పలయ్య, పబ్బతి సారంగం, చాగంటి రాము, సత్యనారాయణ, ఆవుల బాబు, తండ శ్రీను, దుష్యంత్, పవన్, సంజు, నితిన్, కళ్యాణ్, దేవా ఆకాష్, సిద్దు, విజయ్, ప్రశాంత్, శ్రీకాంత్, బాలాజీ,చిన్ని, సిద్దు శివాజీ, కిట్టు, సురేష్, కళ్యాణ్, నవీన్, బాబు, బిక్షపతి, లావణ్య, పద్మ, రమ, మణి, రాజా, బాబురావు, వెంకటమ్మ, వెంకటయ్య, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి !!





నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తెలంగాణ తొలి మహిళ వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా వైభవంగా నిర్వహించారు, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రతి గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను బహుజనులు రజకులు అత్యంత ఘనంగా జరుపుకున్నారు, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికి స్త్రీ ధర్మశాలి చాకలి ఐలమ్మ అలియాస్ చిట్యాల ఐలమ్మ సేవలను ఇప్పటికి ఈ రాష్ట్ర ప్రజలకు మర్చిపోలేకపోతున్నారు, ప్రజా పోరాటాలకు స్ఫూర్తి గా నిలిచిన ఐలమ్మ అనారోగ్యంతో మరణించారు, సాహిత రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన ఐలమ్మ నిజాం నవాబులకు ఆయనకు తొత్తులుగా భూస్వాములకు




వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తన ఇల్లును కార్యాలయంగా తయారు చేసుకొని ఆమె పోరాటాలు చేయడం గొప్ప విశేషం, అలాంటి గొప్ప మహా మహిళా స్ఫూర్తిని తెలంగాణ యావత్ రాష్ట్రం ఇప్పటికీ మర్చిపోలేక పోతుంది, ఈ సందర్భంగా ఆమె విగ్రహాలకు చిత్రపటాలకు పలువురు రాజకీయ పార్టీల నాయకులు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు,

## కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

### కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మంగళవారం కలెక్టరేట్లో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం నాయకులు చాకలి ఐలమ్మ గురించి మాట్లాడారు, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజాస్వామిక పోరాటానికి స్ఫూర్తినిచ్చిన ఐలమ్మ సేవలను, ఆమె ధైర్యసాహసాలను గుర్తుచేశారు. మహిళా చైతన్యానికి, సాధికారతకు, వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ ని అభివర్ణించారు. అనాడు నిరంకుశ నిజాం రజాకార్లను, దేశ్ ముఖులకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనందరికి ఆదర్శమనీ తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని, మంజూరైన ధోబి ఘాట్ పనులు వెంటనే పూర్తి చేయాలని, సంఘం నాయకులు కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, గోపాల్ మాచర్ల ఉప్పలయ్య, శ్రీనివాస్, పాక వెంకన్న, లక్ష్మీనారాయణ, డి.వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిజెపి ప్రభంజనం!! బిజెపి జాతీయ ఓబిసి మాజీ కమిషన్ సభ్యులు టి ,ఆచారి ధీమా!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరడం ఖాయమని త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో బిజెపి ప్రభంజనం సృష్టిస్తుందని బిజెపి మాజీ జాతీయ ఓబిసి కమిషన్ సభ్యులు టి ,ఆచారి ధీమా వ్యక్తం చేశారు, మంగళవారం వనపర్తి జిల్లాలో శ్రీ లక్ష్మీ కృష్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బిజెపి సభ్యత్వ కార్యక్రమాన్ని ఆయన ఆన్లైన్ ద్వారా ప్రారంభించారు, అనంతరం కార్యకర్తల సమావేశంలో టీ ఆచారి మాట్లాడుతూ, ఏ పార్టీలో కూడా క్రమశిక్షణ రాహిత్యం గల



కార్యకర్తలు లేరని బిజెపి పార్టీలో కార్యకర్తలు ఏది ఆశించకుండా సిద్ధాంతాలకు కట్టుబడి దేశ సమగ్ర అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ నాయకత్వ ప్రతి కార్యకర్త బిజెపిలో స్వచ్ఛందంగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు, బిజెపి పార్టీలోని దళిత మోర్చా, బిసి మోర్చా, మహిళా మోర్చా, కిసాన్ మోర్చా, యువ మోర్చా ఎంతో కీలకంగా పనిచేస్తున్నాయని సర్వ వ్యాప్తి సర్వశక్తి బిజెపికి సాధ్యమవుతుందని పార్టీలోని వివిధ అనుబంధ సంఘాలు పార్టీ కోసం 50 శాతం కృషి చేయాలని మిగతా 50 శాతం సామాజిక వర్గాల ద్వారా పార్టీ కోసం పని చేసే విధంగా బిజెపి ముందుకు సాగుతుందని అన్నారు, గత పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో బిజెపి ప్రభుత్వం రావాలని దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరి గుండెల్లో గూడు కట్టుకున్న నరేంద్ర మోడీ తిరిగి ప్రధానిగా చేయడానికి దేశ ప్రజలు చేసిన కృషి అభినందనీయమని ఆయన సందర్భంగా అన్నారు, ప్రతి పార్టీలో గ్రూపు తగాదాలు గ్రూప్ రాజకీయాలు ఉన్నాయని బిజెపిలో కేవలం ఒకే గ్రూపు ఉంటుందని సభ్యత్వ కార్యక్రమంలో ఇతర పార్టీలు థాయిలాండ్ ప్రకటించి ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని ఆశ చూపించే



సభ్యత్వాలు చేస్తున్నారని కానీ బిజెపిలో మాత్రం స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని ఆయన గుర్తు చేశారు, ఏ కష్టం వచ్చినా నష్టం వచ్చిన బిజెపి కార్యకర్తలు పార్టీలోనే కొనసాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయడం దేశ చరిత్రలోనే ఇది ఒక ఘటమన్నారు, ఇతర పార్టీల నాయకులు డబ్బులు ఇచ్చి సభ్యత్వాలు చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా ఆరోపించారు, గత పార్లమెంటు ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఓటింగ్ శాతం తెలంగాణలో పెరిగిందని వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ మరింత మెజార్టీ స్థానాలు గెలుపొందడం ఖాయమని అన్నారు, నరేంద్ర మోడీ చరిష్మా ఇప్పటికీ కొనసాగుతుందని వచ్చే ఎన్నికల నాటికి పార్టీ పూర్తిస్థాయిలో బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ దేశాన్ని ధర్మం సంస్కృతి కాపాడుతుందని సంఘటితంగా ప్రతి ఒక్కరు ఉన్నందువల్లనే ఈ దేశం సురక్షితంగా ఉందని లేనిపక్షంలో బంగ్లాదేశ్ తరహాలో దేశం విచ్ఛిన్నకరమైన ప్రమాదం నుంచి బయటపడిందని టీ ఆచారి అన్నారు, గత ఎన్నికలో బిజెపికి ఓటు వేసే ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వని తీసుకునే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు, సభ్యత్వ కార్యక్రమం తర్వాత గ్రామస్థాయి మండల స్థాయి, జిల్లాస్థాయి బిజెపి కమిటీలు పూర్తి చేస్తామని ఆయన అన్నారు, విద్యావంతులకు పుట్టినిల్లుగా వనపర్తి జిల్లా విద్యావంతుల ఖిలా గా అవతరించిందని అందుకోసం వనపర్తి జిల్లాలో బిజెపికి ఓటు వేసిన 45 వేల మంది ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటామని ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ఆయన పాదాభివందనాలు తెలిపారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ,టీఆర్ఎస్ పార్టీలు ప్రకృతి విరుద్ధమైన పనులు చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ కుమార్, మాజీ జెడ్పిటిసి, లోకనాథ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంక రెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, బిజెపి నాయకులు శ్రీశైలం, బచ్చు రాము, రామన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు, రాఘవేంద్ర గౌడ్, కాటమొని కృష్ణ గౌడ్, మహిళ నాయకురాలు రాధా, బండార్ కుమార్ స్వామి, తదితర కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు,

# రాష్ట్రంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ హై డ్రామా!!

## రుణమాఫీ హైజాక్ కోసం హైడ్రా బిజెపి జాతీయ ఓబిసి మాజీ కమిషనర్ సభ్యులు టి ,ఆచారి ఆరోపణ



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయలేక హైడ్రా పేరుతో హైడ్రామా చేస్తూ రుణమాఫీ ప్రక్రియను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని బిజెపి మాజీ జాతీయ ఓబీసీ కమిషన్ సభ్యులు టి ,ఆచారి ఆరోపించారు, మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి ఉంటే హైడ్రా కార్యక్రమాన్ని మరుగున పడకుండా కొనసాగించాలని పేద ప్రజల భవంతులను కూల్చే కార్యక్రమం ఉపసంహరించుకోవాలని హైడ్రా పేరుతో హంగామా ఆర్భాటం చేసిన ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు వెనకడుగు వేస్తుందని ఆయన ప్రశ్నించారు, పెద్ద పెద్ద భవంతులు ఎందుకు కూల్చలేదని ఆయన ప్రశ్నించారు, రైతుల సమస్యలను పక్కదారి పట్టించేందుకు హైడ్రాను ముందుకు తీసుకొచ్చిందని టీ ఆచారి ఎద్దేవా చేశారు, హైడ్రా వక్రదారి పడుతుందని కాంగ్రెస్ మూలాలు కదులుతున్నాయని అన్నారు, హైడ్రా పేరుతో కాంగ్రెస్ హైడ్రామా చేస్తుందని ఆరోపించారు,రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపు దారులను ప్రోత్సహిస్తుందని ఈ విషయంపై తెలంగాణ హైకోర్టు ఇటీవల పార్టీ ఫిరాయింపుల పై స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు స్పష్టంగా ఆదేశాలు జారీ చేసిందని అయినా కూడా ప్రభుత్వం పార్టీ ఫిరాయిపుదారులను ప్రోత్సహిస్తుందని అన్నారు, గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ ఫిరాయింపుదారులను రాళ్లతో కొట్టాలని చెప్పిన మాట ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు , పార్టీ మారిన ఎమ్మెల్యేల పైన ఎందుకు చర్య తీసుకోలేదని బిజెపి నాయకుడు టి ,ఆచారి ప్రశ్నించారు, హైకోర్టు తీర్పు కట్టుబడి ప్రభుత్వం పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసి ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు, గత టీఆర్ఎస్ ప్రభుత్వం కూడా గతంలో ఇదే మాదిరి చేసి చివరకు ప్రజాక్షేత్రంలో నట్టేట మునిగిందని ఆయన అన్నారు, ప్రపంచంలోనే బిజెపి అగ్రగామిగా పెద్ద పార్టీగా అవతరించిందని గతంలో బిజెపి పార్టీ దేశవ్యాప్తంగా 8 కోట్ల సభ్యత్వాలు ఉన్నాయని ప్రస్తుతం దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ పిలుపుమేరకు చేపడుతున్న సభ్యత్వ కార్యక్రమం ఈసారి 10 కోట్లకు చేరుకుంటుందని బిజెపి పార్టీకి గత పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు వేసిన ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వాన్ని తీసుకొని దేశ భవిష్యత్తు కోసం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు, ఆరు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే బిజెపి సభ్యత్వం తిరిగి దేశవ్యాప్తంగా పునర్ ప్రారంభమైందని ఈ కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషిచేసి బిజెపి పార్టీ సభ్యత్వం చేయించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ఈ దేశ ప్రజలు బలంగా బలపరుస్తున్నారని అందువల్లనే మూడోసారి దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు, రుణమాఫీ సకాలంలో అందక ఈ రాష్ట్రంలో రైతాంగం ఆత్మహత్య చేసుకునే దిశకు పయనిస్తున్నారని ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగానే ప్రవర్తిస్తుందని రాబోయే రోజుల్లో ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు, ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ కుమార్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు వనపర్తి జిల్లా సభ్యత్వ కార్యక్రమం ఇన్చార్జి లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, బిజెపి నాయకులు శ్రీశైలం, బచ్చు రాము, శ్రీనివాస్ గౌడ్, రాఘవేంద్ర గౌడ్, పెద్దిరాజు, రామన్ గౌడ్, బండారు కుమారస్వామి, మహిళ నాయకురాలు రాధా కాటమొని కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు,

## పోషక అభియాన్ వారోత్సవాలు



టేకులపల్లి(గౌతమ్ న్యూస్): టేకులపల్లి, సులానగర్ గ్రామపంచాయతీలో పరిధిలో ఉన్న సులానగర్ 3 అంగన్వాడి కేంద్రంలో పోషక అభియాన్ లో భాగంగా పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాలా అమృతం పిల్లలకు ఎలా పెట్టాలి ఎన్ని రకాలుగా చేసి తినిపించాలి, కూల్ డ్రింక్స్, జింక్ తో కూడిన తినే పదార్థాలు గర్భవతులు, బాలింతలు,పిల్లలు తినకూడదని మంచి పోషకాలు ఉన్న ఆహారం తినడం ద్వారా తల్లులు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు కొన్ని ప్రత్యేక వంటకాలు, కూరగాయల స్టాల్స్ ను ఏర్పాటుచేసి తల్లులకు వివరించి వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కేఎం.తార, సూపర్వైజర్ బి నిర్మల, సులానగర్ 3 అంగన్వాడి కేంద్రం టీచర్ పి. రాజేశ్వరి ఆయా బి.రమ తదితరులు పాల్గొన్నారు.



## పిడిఎస్ యు జిల్లా జనరల్ కౌన్సిల్ ని విజయవంతం చేయండి




టేకులపల్లి (గౌతమ్ న్యూస్): ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ ని సెప్టెంబరు 12వ తేదీన పాల్వంచ పట్టణంలో నిర్వహించబోతున్నట్లు ఈ కౌన్సిల్ కు విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని పిడిఎస్ యు జిల్లా కోశాధికారి జె గణేష్ టేకులపల్లిలో తెలిపారు. టేకులపల్లి మండల పి డిఎస్ యు ముఖ్యుల సమావేశంలో గణేష్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు ) శాస్త్రీయ విద్య సాధనకై, సమసమాజ స్థాపన లక్ష్యంగా పోరాడుతూ విద్యారంగంలో కనీస మౌలిక సదుపాయాలపై, సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమాలు నిర్వహించి నిర్బంధాలను, నిషేధాజ్ఞలను కూడా చవిచూసిందని ఏనాడు వెనకడుగు వేయకుండా విద్యార్థుల పక్షాన నిలబడుతూ రాజీలేని ఉద్యమాలను నిర్వహించిందని నేడు పెరిగిపోతున్న సామ్రాజ్యవాద విష సంస్కృతి, ప్రైవేటీకరణ, కార్పొరేటికరణ వలన విద్య కూడా ఒక వ్యాపార సరుకుగా మారిందని విద్యా వ్యవస్థలో పాలకులు తమ అవసరాలకు అనుగుణంగా అనేక మార్పులను చేశారని అశాస్త్రీయ భావజాలాలతో నిండిన విద్యావ్యవస్థ విద్యార్థులను బానిసలుగా తయారు చేస్తుందని ప్రభుత్వ విద్యారంగాన్ని నీరు కారుస్తూ ప్రైవేటు, కార్పోరేట్ విద్యా వ్యవస్థకు పెద్ద పీఠం వేస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలను సమస్యలకు నిలయాలుగా మారుస్తున్నారని ఇలాంటి తరుణంలోని జరుగుతున్న ఈ కౌన్సిల్ లో అనేక అంశాలను చర్చించి సంస్థ భవిష్యత్ కార్యాచరణకై నిర్వహిస్తున్న కౌన్సిల్ కి అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలోనాయకులు వర్షిణి, శ్రీజ,అనుష, రాజేశ్వరి, ప్రియాంక, మేఘన, భరత్,సాయిపాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 ను వెంటనే అమలు చేయాలి

### సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు రాసూరి శంకర్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో సివిల్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది సంఘం అధ్యక్షులు రాసూరి శంకర్ మాట్లాడుతూ 27.12.2023 నా సింగరేణిలో జరిగిన ఎన్నికలలో గుర్తింపు సంఘం గా ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం గా ఐఎన్టియుసి సంఘాలకు కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము సింగరేణిలో 40,000 మంది కార్మికులు వారితో పాటు 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు సింగరేణి కార్మికులతో సమానంగా అన్ని విభాగాలలో అండర్ గ్రౌండ్ మైన్స్, ఓపెన్ కాస్ట్, వర్క్ షాప్స్, మరియు ఇతర డిపార్ట్మెంట్స్ లలో పనిచేస్తూ ఉత్పత్తి ఉత్పాదకత లో మరియు సింగరేణిలో వచ్చే లాభాలలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల గురించి వెంటనే సింగరేణి యాజమాన్యంతో చర్చించి 22 జీవోను అమలు చేయాలని వచ్చిన లాభాలలో వాటా ఇప్పించాలని ఈ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ సమావేశంలో మడిపల్లి కరుణాకర్ ప్రధాన కార్యదర్శి, గూడెల్లి యాకయ్య డివిజన్ ఉపాధ్యక్షులు, కార్యదర్శి సాజిద్ పాషా, విజయ్ మరియు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన సమాచార హక్కు చట్టం కమిటీ సభ్యులు



(గౌతమ్ న్యూస్): చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎల్.బి నగర్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మెరిసే విప్లవ ధ్రువతార.. దొరల పెత్తనాన్ని ఎదురించిన ధీశాలి. రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరమాత.. ఆమే చాకలి ఐలమ్మ అలియాస్ చిట్యాల ఐలమ్మ. సాయుధ పోరాటానికి ఆమె భూ సమస్యే వేదికైంది. తొలి భూపోరాటానికి నాంది పలికింది. దొరలు ఆక్రమించిన భూమిపై ప్రతిఘటించి విజయం సాధించింది. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచింది. కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్" చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు పాల్గొన్నారు.

గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
బుధవారం - 11 - సెప్టెంబర్- 2024

## సూర్ణపు సోమయ్య ను పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్



మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** మానుకోట జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య ధర్మపత్ని సూర్నపు సావిత్రి ఆదివారం హఠాన్మరణం చెందడంతో మంగళవారం



చిలువేరు ఫౌండేషన్ వ్యవస్థాపకులు సమ్మయ్య గౌడ్ సోమయ్య కుటుంబాన్ని పరామర్శించారు. సావిత్రి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆమె కుటుంబానికి పార్టీకి చేసిన సేవలను భర్త సోమయ్య వివరించి కన్నీటి పర్యంతం అయ్యారు. ఆయనను సమ్మీ గౌడ్ ఓదార్చి సోమన్న భార్య వియోగం తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆకుల రాజు, నాయకులు వీరన్న, రాజమౌళి, మహేష్ రామూర్తి మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, చిలువేరు సాయి గౌడ్, ముఖేష్, రాజు, సిపిఎం టౌన్ నాయకులు సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## రావిరాల గ్రామానికి కాపాడుకుంటాం

### మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ నియోజకవర్గం వరదబాదితులకు మాజీ మంత్రి



వర్యులు హరీష్ రావు సహాయం. ఇటీవల కురిసిన భారీ వర్షల నేపథ్యంలో వరదల వల్ల నష్టపోయిన సుమారు 150 బాధిత కుటుంబాలకు నిత్యావసరసరుకులు పంపిన మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు. మహబూబాబాద్ నియోజకవర్గం నెల్లికుదురు మండలం రావిరాల గ్రామంలో పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించిన బానోత్ శంకర్ నాయక్ మాజీ శాసనసభ్యులు మహబూబాబాద్. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, నవీన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంక రెడ్డి, ఆకుల జగ్గయ్య, బిక్కు నాయక్, విజయ్, బత్తిని అనిల్, భాను, భీముడు, పులిరామచంద్ర ఆదిరెడ్డి, కత్తుల ఎలేందర్, బాలు నాయక్ భోజ నాయక్, శ్రీనివాస్, ఎడ్ల మహేష్ చారి, శ్రీకాంత్, వెంకన్న, సురేష్ నాయక్, లక్ష్మణ్ నాయక్, వినోద్, మాన్సింగ్, అజీత్, మురళి, శ్రీను, ఉమేష్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, నెల్లికుదురు మండల నాయకులు, రావిరాల గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## జ్ఞానానికి ప్రతీకలు గురువులు-డీఈఓ గోవిందరాజ్



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో **(గౌతమ్ న్యూస్):** తమ పాఠ్య బోధనతో విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న జ్ఞాన ప్రతీకలు గురువులని జిల్లా విద్యా శాఖాధికారి డాక్టర్ గోవిందరాజు అన్నారు.రాష్ట్ర స్థాయి ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా అవార్డును అందుకున్న పలుస శంకర్ గౌడ్ మంగళవారం ఆయన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ వృత్తి ధర్మాన్ని చిత్త శుద్ధితో నిర్వహిస్తూ విద్యార్థులకు విద్యాశాఖకు సమున్నతమైన సేవలందిస్తున్న ఉపాధ్యాయులు జిల్లాలో ఎంతోమంది ఉన్నారని అన్నారు.ఆ కోవలో పలుస శంకర్ గౌడ్ అక్షరదీక్ష,నైతికవిలువల విద్య,చదువుల మేళ వంటి వైవిధ్యమైన కార్యక్రమాలతో పిల్లలలో చదువు పట్ల ఆసక్తిని కలిగిస్తున్నారని వివరించారు.ఆయన చేపట్టిన కార్యక్రమాలతో పాటు మూడు దశాబ్దాలకు పైగా విద్యాశాఖకు అందిస్తున్న సేవలకు రాష్ట్ర స్థాయిలో పురస్కారం లభించడం అభినందనీయం అన్నారు.డిఇఓ శంకర్ గౌడ్ ను శాలువా పూలమాలతో సత్కరించారు.ఈనాటి కార్యక్రమంలో ఎఎంఒ మహానంది,డిసీఈబి సెక్రటరీ యస్.చంద్ర శేఖర్,శ్రీపాద,ఖదీర్, రేడియంట్ స్కూల్ అధినేత డి.రాములు, బైరోజు చంద్ర శేఖర్,నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిడ్డే మీల్స్ కార్మికులకు రూ.10వేల వేతనం హామీని అమలు చేయాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్.

### ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ స **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : కాంగ్రెస్ తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన రూ.10వేల వేతన హామీని అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ అనుబంధ మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయము ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ధర్నాలో పాల్గొన్న కార్మికులను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయి అధికారం చేపట్టి తొమ్మిదినెలకు గడుస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు మేనిఫెస్టోలో పేర్కొన్న రూ.10వేల గౌరవ వేతనం అమలుచేయడం లేదన్నారు. పాఠశాలల్లో వంటా వార్పు పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించి కార్మికులకు అన్యాయం చేసేందుకు కుట్ర చేస్తోందని, ఈ ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని, బకాయి బిల్లులు తక్షణమే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున్ , మిడ్ డే మీల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి, పుష్ప,మంగ, ప్రభావతి పాల్గొన్నారు.

## గచ్చిబౌలిలోని లీడ్ క్యాప్ భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాలని

### జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ ను కలిసిన. తెలంగాణ చర్మకారుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆరేపల్లి రాజేందర్, కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** హైదరాబాద్ : తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ చైర్మన్ డా.ఆరేపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో జాతీయ ఎస్సీ కమీషన్ మెంబర్ గౌరవ వడ్డేపల్లి రామచందర్ ని కలిసి గచ్చిబౌలిలోని లీడ్ క్యాప్ టిజిఎల్ఐపిసి ఆక్రమణకు గురికాకుండా తెలంగాణ లో ఉన్న అప్పటి ఉమ్మడి 10 జిల్లాలలో ఉన్నటువంటి లిడ్ క్యాప్ భూములను పరిరక్షించి లిడ్ క్యాప్ టీజీఎల్ఐపిసి సంస్థకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1200 కోట్లు బడ్జెట్ కేటాయించి కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లను నియమించాలని అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన రెండు మెగా లెదర్ పార్కులను వెంటనే ప్రారంభించి ట్రెనింగ్ పొందిన ఆర్టీజన్స్ కి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని అదేవిధంగా మాదిగ, మాదిగ ఉప కులాల నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి కల్పించాలని కోరారు. తెలంగాణలో ఉన్నటువంటి లెదర్ పార్క్ భూముల కేటాయించిన బడ్జెట్ పైన ప్రకటించిన రెండు లెదర్ పార్కుల ప్రారంభానికి వర్క్ ఎక్కడ వరకు వచ్చింది అనే దానిమీద ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, ఇండస్ట్రియల్ సెక్రటరీ గారితో రివ్యూ మీటింగ్ పెట్టాలని విన్నవించడం జరిగింది . అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీలో గత రెండు దశాబ్దాలుగా ఎస్సీ, ఎస్టీ టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టుల వేకెన్సీస్ బ్యాక్ లాక్ పోస్టుల గురించి వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్ గారుల తో రివ్యూ మీటింగ్ పెట్టాలని ఎప్పటి నుంచో ఖాళీగా ఉన్న దళిత నిరుద్యోగులకి ఉద్యోగాలలో రోస్టర్ పాయింట్ బ్యాక్ పోస్ట్ భర్తీ చేయాలని అన్ని అర్హతలు ఉన్న కొంతమంది వివక్ష కారణంగా వాటిని బ్యాక్ లాగ్ పోస్టు లుగా పెండింగ్లో ఉంచి బ్యాక్ లాగ్ పోస్టులుగా చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . దీనిపైన వెంటనే రివ్యూ మీటింగ్ పెట్టి న్యాయం చేయాలని వివరించారు.ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ రీసెర్చ్ స్కాలర్స్ చావపల్లి చంద్రన్న జాన్ దర్శనం చింద్యాల పవన్ గారు లు కలిసి విన్నవించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర చర్మకారుల సంఘం జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆరేపల్లి రాజేందర్, రాష్ట్ర కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్ , ట్రెజరర్ మొలుగు రాజు , జాన్ దర్శనం తెలంగాణ చర్మకారులు సంఘాల జేఏసీ కో కన్వీనర్ చావపల్లి చంద్రన్న, చింద్యాల పవన్ ,సతీష్, కూసపాటి రాణీ , వనపర్తి దివ్య ,వనపర్తి సాయి కుమార్, వనపర్తి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి ముందుంటాం

### సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి).



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : హైదరాబాద్ సింగరేణి భవన్ లో సింగరేణి ఛైర్మన్ అండ్ ఏం.డి ఎన్. బలరామ్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవ అధ్యక్షులు మరియు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) గుర్తింపు సంఘం హెూదా పత్రం ఇచ్చిన సందర్బంలో ఈరోజు శేషగిర్ భవన్ లో యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు జరిగింది. ఎన్నికలు జరిగి 8 నెలలు గడిచినప్పటికి దృవీకరణ పత్రాన్ని ఇవ్వకుండా తాత్సారం జరిపి, నిన్న రెండు సంవత్సరాల కాలపరిమితితో గుర్తింపు పత్రాన్ని ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. గతంలో గుర్తింపు సంఘం కాల పరిమితి 4 సంవత్సరాలు కొనసాగిందని, ఈ సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికలకు ముందు ఉన్న సంఘం వారు 6 సంవత్సరాల వరకు కూడా గత ప్రభుత్వ చొరవతో కొనసాగారని ఇప్పుడు 2 సంవత్సరాల కాల పరిమితి సరైంది కాదని ఈ విషయం లో న్యాయ పోరాటం చేస్తామని నాయకులు అన్నారు. అంతే గాక సింగరేణి యాజమాన్యం ఏఐటియూసి కి గుర్తింపు పత్రం అందించడంతో భాద్యత తీరినట్లు కాదని, పెండింగు లో ఉన్న కార్మికుల సమస్యలు పరిస్కరించడానికి యాజమాన్యం అన్నీ స్థాయిల్లో గుర్తింపు సంఘం తో చర్చలు జరిపి గుర్తింపు సంఘానికి సహకరించి కంపెనీ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాదించుటకు అన్ని విధాల సహకరించాలని కార్మికుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం లో గుర్తింపు కార్మిక సంఘం(ఏఐటీయూసీ) సలహాదారులు దమ్మాలపాటి శేషయ్య, యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గనిగల వీరస్వామి, కొత్తగూడెం కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి, కార్పొరేట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి నితిన్, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సహాయ కార్యదర్శి జక్కుల గట్టయ్య, బ్రాంచ్ ఆఫీసు బేరర్ మండల రాజేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు జరపండి

### 21న హైద్రాబాద్లో రాష్ట్ర స్థాయి తెలంగాణ విలీన దీనోత్సవ సభ. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : నిజాం రాజుకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల వైపు నడిపించి తెలంగాణకు విముక్తి కలిగించి విశాల భారతంలో విలీనం చేసిన నాటి కమ్యూనిస్టు పోరాట యోధులు, అమరవీరులను స్మరించుకుంటూ సెప్టెంబర్ 11 నుంచి 17వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా పార్టీ, ప్రజా సంఘాల శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నుంచి మంగళవారం గూగుల్ మీట్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సాబీర్ పాషా మాట్లాడుతూ నిజాం రాచరిక పాలనలో వెట్టిచాకిరి, అంటరానితనం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, కటిక దారిద్ర్యం హైద్రాబాద్ రాష్ట్ర ప్రజలను వెంటాడుతున్న తరుణంలో కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో ఆంధ్ర మహాసభ సంఘటిత ఉద్యమాలకు పిలుపునిచ్చి నిజాం రాచరిక వ్యస్థను కూల్చివేయడం జరిగింది, ఈ మహెూద్యమంలో ఎందరో కమ్యూనిస్టులు, ఉద్యమకారులు నేలకొరిగారని వారి త్యాగాలను నేటితరానికి వివరించాల్సిన అవసరం ఉందన్నారు. నాడు రైతాంగ పోరాటంలో పంచిన భూముల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మూడో వంతు కూడా పంచలేదని విమర్శించారు. కొంత మంది అవకాశవాదులు పోరాటాన్ని తామే చేసినట్లుగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సాయుధ పోరాటానికి తామే వారసులమంటూ బిజెపి నాయకులు రాజకీయంగా లబ్దిపొందేందుకు ప్రయత్నిస్తున్నారని, తెలంగాణ విముక్తికోసం త్యాగాలు చేసిందేవరో ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్బంగా జిల్లా వ్యాప్తంగా ఈ నెల 11 నుంచి 17వరకు గ్రామగ్రామాన ఉత్సవాలు నిర్వహించి సభలు, సమావేశాలు, జెండావిష్కరణ కార్యక్రమాలు చేపట్టి నాటి కమ్యూనిస్టుల స్ఫూర్తిని చాటాలని, సెప్టెంబర్ 21న హైద్రాబాద్లో జరిగే తెలంగాణ విలీన దీనోత్సవ సభకు జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## సింగరేణి వర్క్ పీపుల్ స్పోర్ట్స్-గేమ్స్ అసోసియేషన్ కమిటీ ఎంపిక

### స్పోర్ట్స్ కోఆర్డినేటర్ గా జే. రాంబాబు, జనరల్ కెప్టెన్ గా కె. నాగమోహన్ ఎన్నికయ్యారు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : కొత్తగూడెం ఏరియా సింగరేణి జిఎం ఎం. షాలెం రాజు ఆదేశానుసారం ఈ సంవత్సరం 2024-25 నకు గాను కొత్తగూడెం ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ - గేమ్స్ అసోసియేషన్ కో ఆర్డినేటర్, జనరల్ కెప్టెన్ మరియు వివిధ స్పోర్ట్స్ కెప్టెన్ ల నియామకాల కొరకై కమిటీ సమావేశం కొత్తగూడెం ఏరియా డీజీఎం(పర్సనల్) బి. శివ కేశవరావు సమక్షంలో నిర్ణయించడం జరిగింది. ఈ కమిటీ సమావేశంలో స్పోర్ట్స్ కోఆర్డినేటర్ గా జే. రాంబాబు మరియు జనరల్ కెప్టెన్ గా కే. నాగమోహన్ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జున రావు, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, స్పోర్ట్స్ హానరరీ సెక్రటరీ ఎం.శ్రావణ్ కుమార్ డివై. పిఎం, ఏఐటీయూసీ జి. వీరాస్వామి సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే. గట్టయ్య, ఐఎన్టీయూసీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్. కే గౌస్, ఫిట్ సెక్రటరీ జిఎం ఆఫీస్ సిహెచ్ సాగర్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం మున్సిపల్ కార్మికులకు రెయిన్ కోట్స్ ను పంపిణీ చేసిన

### కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కమిషనర్ శేషు, కౌన్సిలర్ జెములయ్య.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం మున్సిపాలిటీ కార్యాలయంలో భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశాల మేరకు రెయిన్ కోట్స్ ను మున్సిపల్ కార్మికులకు పంపిణీ చేసిన కొత్తగూడెం చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ,మున్సిపాలిటీ కమిషనర్ శేశాంజ స్వామి, 8వ వార్డు కౌన్సిలర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ విధులు నిర్వహించే కార్మికులు వర్షాలు కురుస్తున్న రోజు తప్పనిసరిగా రెయిన్ కోట్స్ ధరించి విధులకు హాజరుకావాలని మున్సిపల్ శానిటేషన్ వర్కర్లకి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సింగభూపాలెం చెవుకట్ట పటిష్టం చేసేందుకు కృషి జరుగుతోంది

### ఎలాంటి నష్టం జరగకుండా నీటిపారుదల శాఖ అధికారులు సత్వర చెర్యలు చేపట్టాలి. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** సుజాతనగర్ : సుజాతనగర్ మండల, పరిసర గ్రామాల రైతులకు ప్రధాన నీటివనరుగా ఉన్న సింగభూపాలెం చెరువు కట్టను పటిష్టం చేసి రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని, ఇప్పటి వరకు జరిగిన నష్టంపై ప్రభుత్వానికి నివేదిక అందించి రైతులకు న్యాయం చేస్తామని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మండలంలోని సింగభూపాలెం చెరువు కట్ట, పరివాహక ప్రాంతాలు, వ్యవసాయ భూములను మంగళవారం సిపిఐ ప్రతినిధివరుండం సందర్శించి పరిశీలించింది. ఈ సందర్బంగా సాబీర్ పాషా మాట్లాడుతూ చెరువు పరివాహక రైతులు అధైర్య పడొద్దని సూచించారు. చెరువుకట్ట పరిస్థితిని ముందస్తుగానే గుర్తించి ఇటీవల స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నీటి పారుదల శాఖా అధికారులతో మాట్లాడి నివేదిక సిద్ధం చేయలని ఆదేశించినట్లు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంవల్ల చెరువుకట్టకు ఇలాంటి దుస్థితి ఏర్పడిందని, రూ.26 కోట్ల వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టు అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించి కుంగిపోతోందని, ఈ పనుల్లో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. జిల్లాతోపాటు నియోజకవర్గంలో సీతారామ ప్రాజెక్టు నీటి పారుదలకు కూనంనేని కృషి చేస్తున్నారని, అదేవిదంగా చెరువును పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. అధివర్షాలవల్ల చెరువుకట్ట కృంగిపోయిందన్నారు. ప్రజలకు, రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని నీటిపారుదల అధికారులకు సూచించారు. మిర్చి వరి పత్తి కూరగాయలు ఉద్యానవన పంటలకు వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు వ్యవసాయ అధికారులు సర్వే చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు, జిల్లా సమితి సభ్యులు చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, తాళ్ల వెంకటేశ్వర్లు నాయకులు భాగం శేషభూషణం, తాళ్లూరి పాపారావు, తాళ్లూరి ధర్మారావు, పొదిల శ్రీనివాసరావు, వీర్ల మల్లేష్ ఏఐటీయూసీ, బొడ్డు కేశవరావు, కొమారి కృష్ణ, మూడు గణేష్, భాగం కృష్ణ, దండు నాగేశ్వరరావు, గడ్డం రాజేందర్, దండు సురేష్, ఆకుల వెంకన్న, శీలపోగు సురేష్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## జ్ఞానానికి ప్రతీకలు గురువులు -డీఈఓ గోవిందరాజ్





నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తమ పాఠ్య బోధనతో విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న జ్ఞాన ప్రతీకలు గురువులని జిల్లా విద్యా శాఖాధికారి డాక్టర్ గోవిందరాజు అన్నారు.రాష్ట్ర స్థాయి ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా అవార్డును అందుకున్న పలుస శంకర్ గౌడ్ మంగళవారం ఆయన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ వృత్తి ధర్మాన్ని చిత్త శుద్ధితో నిర్వహిస్తూ విద్యార్థులకు విద్యాశాఖకు సమున్నతమైన సేవలందిస్తున్న ఉపాధ్యాయులు జిల్లాలో ఎంతోమంది ఉన్నారని అన్నారు.ఆ కోవలో పలుస శంకర్ గౌడ్ అక్షరదీక్ష,నైతికవిలువల విద్య,చదువుల మేళ వంటి వైవిధ్యమైన కార్యక్రమాలతో పిల్లలలో చదువు పట్ల ఆసక్తిని కలిగిస్తున్నారని వివరించారు.ఆయన చేపట్టిన కార్యక్రమాలతో పాటు మూడు దశాబ్దాలకు పైగా విద్యాశాఖకు అందిస్తున్న సేవలకు రాష్ట్ర స్థాయిలో పురస్కారం లభించడం అభినందనీయం అన్నారు.డిఇఓ శంకర్ గౌడ్ ను శాలువా పూలమాలతో సత్కరించారు.ఈనాటి కార్యక్రమంలో ఎఎంఓ మహానంది,డిసీఈబి సెక్రటరీ యస్.చంద్ర శేఖర్,శ్రీపాద,ఖదీర్, రేడియంట్ స్కూల్ అధినేత డి.రాములు, బైరోజు చంద్ర శేఖర్,నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

### నెలకు సరిపడే నిత్యావసర సరుకులు అందజేత

### ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివంపేట మండలం వెంకయ్య తాండకు చెందిన బానోత్ కుమార్ అకస్మాత్తుగా మృతి చెందడం, ఆ విషయాన్ని తాండవాసుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు , తాజా మాజీ జెడ్పిటిసి, పబ్బ మహేష్ గుప్తా,బాధిత కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం నగదు, 5000 వేల రూపాయలు మరియు నెలకు సరిపడే నిత్యవసర సరుకులు, అందజేశారు. జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ, ప్రతి ఒక్క బాధిత కుటుంబానికి, నాకు తోచిన సహాయ సహకారాలు అందజేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్, ఆంజనేయులు, విఠల్ కోళ రాజు, కిస్టు, తాండవాసులు తదితరులుపాల్గొన్నారు.

## శనిగపురం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించిన

### ఎమ్ఎల్ హెచ్పి డాక్టర్ కిషోర్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మంగళవారం మానుకోట జిల్లా, మానుకోట మండలం, పర్వతగిరి సబ్ సెంటర్ పరిధిలోని శనిగపురం గ్రామం ఎస్సీ కాలనిలో మెడల్ క్యాంపు నిర్వహించడం జరిగినది. మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ బానోత్ హారిసింగ్ ఆద్వర్యంలో ఎమ్ఎల్ హెచ్పి డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతు సిజనల్ వ్యాదుల మీద అవగాహన కల్పిస్తు, ఇంటి చుట్టు పరిసరాల పరిశుభ్రత, నీరు నిల్వలేకుండా చూసుకోవాలని, గ్రామ ప్రజలకు అవగహన కల్పించడం జరిగినది. ఈ క్యాంపు నందు 73 మందిని చూడటం అరిగినది. బీపీ, షుగర్, ఆర్డిటీ మలేరియా టెస్టు చేయడం వలన రోగికి ఎలాంటి జబ్బు వుందో తెలుస్తుంది. షుగర్ పరీక్ష 30 మందికి, ఆర్డిటీ పరీక్ష 8 మందికి చేశారు. బీపీ 73 మందికి చూడడం జరిగింది. ఈ క్యాంపులో ఎమ్ఎల్ హెచ్పి డాక్టర్ కిశోర్ కుమార్, ఏఎన్ఎమ్ బీ. సరిత, ఏఎన్ఎమ్ పూజ, ఆశ కే. స్వర్ణ, డీలర్ సైదులు, చుక్క సంతోష, ప్రజలు పాల్గొనడం జరిగినది.

## ముత్యాల విజయ్ కుటుంబాన్ని పరామర్శించిన

### మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ పట్టణంలోని (15 వార్డులో రెడ్డినాయక్ కాలనీలో) ఉంటున్న ముత్యాల లక్ష్మి కుమారుడైన ముత్యాల విజయ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని కలిసి తల్లి అయిన ముత్యాల లక్ష్మిని పరామర్శించి మేము మా కాంగ్రెస్ పార్టీ మీకు ఎల్లవేళలా సాయం చేస్తుందని చెప్పిన మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య, ఐఎన్టీయూసి పట్టణ అధ్యక్షులు మాందాటి శ్రీనివాసు, టీపీసీసీ ఓబీసీ స్టేట్ కో ఆర్డినేటర్ పింద్రాల రామదాసు, బండారి చిరంజీవి, వీరన్న, స్నేహితులు, ఆకుల సంతోష్, బిజిని రమేష్, బుర్ర వెంకన్న, అప్పల నరేష్, బిజినీ అనిల్, నలమాస రవీందర్, ఆకుల రాజు, పెద్దబోయిన అనిల్, కాడబోయిన కుమార్, దేవనబోయిన శ్రీకాంత్, కొమ్ము సంతోష్, కొమ్ము వినోద్, ఇరగదిందా నవీన్, అప్పల కోటేష్, పిడుగు మహేష్, కాడబోయిన వెంకటేష్, ఎలుక సతీష్, రాజేష్, గొడుగు బద్రి, కొండ సందీప్, దేవులపల్లి సందీప్ గోడుగు సాయి, చేన్నబోయిన చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి!!



అధ్యక్షుడు శ్రీ ఏలూరు కోటేశ్వరరావు కొనియాడారు

టేకులపల్లి (గౌతమ్ న్యూస్): సాయిధ పోరాట నిప్పు కనుక చాకలి ఐలమ్మని జిల్లా కిషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఏలూరు కోటేశ్వరరావు అన్నారు భూమికోసం భుక్తి కోసం బానిస సంకెళ్ల విముక్తి కోసం సాయుధ పోరాటం అయితే అందులో తెలంగాణ నిప్పు కనికగా నిలిచింది చాకలి ఐలమ్మా అని ఆడది అబల కాదు సభలని నిరూపించి నిజాం నవాబుకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి తన కౌలు భూమిలో తాను పండించిన పంటను దేశముకు రేపాక రామచంద్రారెడ్డి తన అనురులతో తరలించకపోవడాన్ని ప్రశ్నించిందని దాన్య విమోచన కోసం పోరాడి అమరురాలు అయిందని వర్ధంతి సందర్భంగా జిల్లా కిషన్ కాంగ్రెస్

## జిల్లాలో భారీ వర్షంవరదల వలన సంభవించిన నష్టనివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలి

### అఖిల భారత రైతు కులీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న డిమాండ్ చేస్తూ జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ కి వినతి పత్రం అందజేత



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): రాష్ట్రంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన ఊర్లు ఏర్లు అన్ని ఏకమై వందలాది గ్రామాలు జల దిగ్బంధనని కి గురయ్యాయి. తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం అఖిల భారత రైతు కులీ సంఘం కేఐకేఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం గత ఎనిమిది రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించి జిల్లా జాయింట్ కలెక్టర్ డేవిడ్ ని కలిసి జరిగిన నష్టంపై వినతిపత్రం సమర్పించడం జరిగింది. జిల్లాలో ఇప్పటి వరకు అందిన ప్రాథమిక సమాచారం ప్రకార జిల్లాలో ప్రాణా నష్టం జరిగి కొంత మంది వరదల్లో చిక్కుకొని మృతి చెందారాని కొంతమంది గల్లం తయ్యారాని వారి ఆచూకీ ఇంకా తెలియ రావడం లేదు. రోడ్లు, రైల్వే లైన్లు ధ్వంసమై రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. రైళ్లు బస్సులు ఎక్కడికక్కడ ఆగిపోవడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ వర్ష బీభత్సం వలన వ్యవసాయ రంగం కుదేలైంది. జిల్లాల్లో వేలాది ఎకరాల్లో పంట నష్టం సంభవించింది. జిల్లా వ్యాప్తం ఒకటి రెండు మండలాల్లో ఐదు ఆరు చెరువు పైగా తెగిపోయాయి. వేలాది ఎకరాల పంట భూములు కోతకు గురవ టంతో పాటు పొలాల్లో ఇసుక మేటలు పెట్టి సేద్యానికి పనికి రాకుండా పోయాయి. ప్రధానంగా కొన్ని మండలాలలో భారీగా పంట నష్టం సంభవించింది. మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక చేస్తున్న నేపథ్యంలో ప్రజానీకం తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని ప్రకృతి విపత్తుగా పరిగణించి నందున యుద్ధ ప్రాతిపదికపై జిల్లాలో సహాయక చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వానికి కోరారు.

#### డిమాండ్స్

ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు 25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా అందించాలి. పశువులు, కోళ్లు కోల్పోయిన వారి నష్టానికి తగిన పరిహారం అందించి ఆదుకోవాలి. తెగిపోయిన చెరువులు కుంటలను గండ్లు పడిన కాలువలను వెంటనే మరమ్మతులు చేయించాలి. నష్టపోయిన పంటల వివరాలను రికార్డు చేసి తగిన నష్టపరిహారాన్ని అందించాలి. వరద కోతకు గురైన,ఇసుక మేటలు వేసిన భూములు సాగులోకి తెచ్చు కొనేందుకు ఆర్థిక సహకారం అందించాలి. జిల్లాలో తక్షణమే పంటల బీమా పథకాన్ని అమల్లోకి తీసుకురావాలి. ఇంకా వర్షం, వరద ప్రమాదం పొంచి ఉన్నందున ముందస్తుగానే తగిన సహాయక చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యవర్గం డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి జి.సక్రు, నాయకులు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న, ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి ఆలకుంట్ల సామ పాపయ్య, యాకయ్య, భూక్య సూర్య పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన పోలీస్ జాగిలం షైనీ కి ఘనంగా అంతిమ వీడ్కోలు

### జిల్లా పోలీస్ శాఖకు పోలీస్ జాగిలం షైనీ అందించిన సేవలు మరువలేనివి.

### జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపీఎస్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్లో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ జాగిలం అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది.గత నెల రోజులుగా బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఈ రోజు తుది శ్వాస విడిచింది.ప్రేలుడు పదార్థాలను కనిపెట్టడంలో నైపుణ్యత కలిగిన షైనీ మరణించడం జిల్లాకు తీరని లోటని అడిషనల్ ఎస్పీ పంకజ్ పరితోష్ ఐపీఎస్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాలతో ఈ రోజు జాగిలం షైని కి ఘనంగా అంతిమ వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.2014 సంవత్సరంలో జన్మించిన పోలీస్ జాగిలం షైనీ 2016లో జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్లో విధులలో చేరి సుమారుగా పది సంవత్సరాల పాటు తన సేవలను అందించడం జరిగింది.30 కి పైగా పేలుడు పదార్థాలను గుర్తించిన ఘటనలో పాల్గొని సమర్థవంతంగా విధులను నిర్వర్తించిందని తెలిపారు.జిల్లాలో విఐపి ల పర్యటనల్లో విధులు నిర్వర్తించడం,ల్యాండ్ మైన్స్ ను గుర్తించడం వంటి సేవలను అందించిందని,ఎక్కువ శాతం మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో తన సేవలు అందించిందని తెలియజేసారు.అనంతరం షైనీ భౌతిక కాయానికి పోలీసు అధికారులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఓఎస్డి కార్యాలయంలోని డాగ్ స్క్వాడ్ నుండి అంతిమయాత్రగా బయలుదేరి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు షైనీ కి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,1టౌన్ సీఐ కరుణాకర్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఆర్ఐ ఆపరేషన్స్ రవి మరియు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## బయ్యారంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి





బయ్యారం(గౌతమ్ న్యూస్): చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత.తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత.సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ, ధెట్కర్యశాలి,ఆంధ్ర మహాసభ సభ్యురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని. బయ్యారంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. చాకలి ఐలమ్మ వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895, సెప్టెంబరు 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించింది. వీరిది వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తే వారికి జీవనాధారం. పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది. వీరికి ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె. 1940-44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది. ఐలమ్మ అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా' అని ఉత్పత్తి కులాల (బీసీ కులాల) చేత పిలిపించుకొనే సంస్కృతికి చరమ గీతం పాడిన వారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు. దొరా అని పిలువక పోతే ఉన్నతకులాలతో పాటు వారి అనుంగు ఉంపుడు కత్తెలలో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలలో బయటకు వచ్చేది. వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకు పడేవి. తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి అఘాయిత్యం చేయించేవారు. ఈ భూమినాది... పండించిన పంటనాది... తీసుకెళ్లడానికి దొరెవ్వడు... నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు.. అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985 న అనారోగ్యంతో మరణించింది. పాలకుర్తిలో ఐలమ్మ స్మారక స్థూపం, స్మారక భవనాన్ని సిపిఎం పార్టీ వారు ప్రజల విరాళాలతో నిర్మాణం చేశారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో 2015 సెప్టెంబరు 10న పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందకారత్ ఆవిష్కరించారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించి 2022 సెప్టెంబరు 22న ఉత్తర్వులు జారీ చేసింది.ఈ కార్యక్రమం లో లోకుంట్ల సోములు, రవి, నర్సయ్య, గట్టు మహేష్,మచ్చ యాకయ్య, మాదారపు రాములు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఇండ్లు కూలిపోయిన బాధితులకు, నిత్యవసర సరుకులు పంపిణీ

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య

బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో భారీ వర్షాలకు ఇండ్లు



కూలిపోయిన బాధితులకు సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. రూరల్ డెవలప్ మెంట్ సోషల్ సర్వీసెస్ ఆర్ డి ఎస్ ఎస్ రైతు స్వరాజ్య వేదిక ఆర్ ఎస్ వి సహకారంతో మంగళవారం కొత్తపేట,సత్యనారాయణ పురం,బయ్యారం, గౌరారం, కోడిపుంజుల తండా లలో ఇండ్లు కూలిపోయిన 12





కుటుంబాల బాధితులను పరామర్శించి కుటుంబానికి 10కేజీల బియ్యం, కేజీ పప్పు, కేజీ వంటనూనె, కేజీ ఉల్లిగడ్డలు,చింతపండు,చద్దర్లు,చీరలు అందజేశా

అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మాజీ పిఏసిఎస్ చైర్మెన్ రామగిరి బిక్షం,ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఊకే పద్మ పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు,పార్టీ మైదాన మండల కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వరరావు,నాయకులు



నేతకాని రాకేశ్, కొదుమూరి నాగేశ్వరరావు, కోనూరి యుగందర్ తదితరులు పాల్గొన్నారు..

## చాకలి ఐలమ్మ కు ఘనంగా నివాళులు అర్పించిన సమాచార హక్కు చట్టం కమిటీ సభ్యులు



హైదరాబాద్ **(గౌతమ్ న్యూస్):** చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎల్.బి నగర్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మెరిసే విప్లవ ధ్రువతార.. దొరల పెత్తనాన్ని ఎదురించిన ధీశాలి. రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరమాత.. ఆమే చాకలి ఐలమ్మ అలియాస్ చిట్యాల ఐలమ్మ. సాయుధ పోరాటానికి ఆమె భూ సమస్యే వేదికైంది. తొలి భూపోరాటానికి నాంది పలికింది. దొరలు ఆక్రమించిన భూమిపై ప్రతిఘటించి విజయం సాధించింది. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచింది. కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్" చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు పాల్గొన్నారు.

## వెంకట్ స్వామి గౌడ్ కు మోకుదెబ్బ నాయకుల నివాళులు



నర్సంపేట **(గౌతమ్ న్యూస్):** నర్సంపేటపట్టానానికి చెందిన బత్తిని వెంకట్ స్వామి గౌడ్ గుండె పోటుతో మంగళవారం స్వర్గస్తులయ్యారు.వెంకట్ స్వామి గౌడ్ పార్థీహ దేహం పై గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వెంకట్ స్వామి గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ఇంచార్జి సొల్టీ సారయ్య గౌడ్,మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్, జిల్లా సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్ , మాచర్ల సమ్మయ్య గౌడ్, గౌడ వెల్ఫేర్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గండి లింగయ్య గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్, బూర అశోక్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## తమ్ముడిపై కత్తితో అన్న దాడి



నర్సంపేట **(గౌతమ్ న్యూస్):** నర్సంపేట పట్టణంలో దారుణం చోటుచేసుకుంది. తమ్ముడు తన మాట వినడం లేదని గొడవకు దిగిన అతని అన్న క్షణికావేశంలో దాడి చేయడంతో తమ్ముడు తీవ్ర గాయాలపాలైన సంఘటన పట్టణంలోని రాంనగర్ కాలనీలో మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. విశ్వసనీయ కథనం ప్రకారం... దొడ్డ దేవేందర్(22), దొడ్డ అమరేందర్ (18) ఇద్దరు అన్నదమ్ములు. కొన్ని నెలల కిందట వీరి తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతి చెందారు. చిన్న చిన్న పనులు చేసుకునే వీరిరువురు ప్రస్తుతం కలిసి ఉంటున్నారు. అమర్ మాట వినడం లేదని దేవేందర్ అతనితో గొడవకు దిగాడు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో క్షణికావేశంలో దేవేందర్ తన తమ్ముడైన అమర్ పై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో అమర్ పొట్ట భాగంలో గాయమైంది. రక్తస్రావం ఎక్కువవుతుండటంతో నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమిస్తుండటంతో ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట**(గౌతమ్ న్యూస్):** నర్సంపేట పట్టణం వల్లబ్ నగర్ 3వ డివిజన్ లో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ అభివృద్ధి దిశగా వెళ్తుంది అంటే అది మన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ వల్లనే,అలాంటి నాయకునికి మద్దతుగా నిలిచి సభ్యత్వం పొంది, ప్రతి బూత్ లో బూత్ అధ్యక్షులు సభ్యత్వ కార్యక్రమాలు చేపట్టాలనీ అన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రతి కార్యకర్త భాధ్యతయుతంగా సభ్యత్వ నమోదులు చెయ్యాలని కోరారు,గత 10 సంవత్సరాల నుండి నరేంద్ర మోడీ గారి పాలన చూసి ప్రజలందరూ సభ్యత్వం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంటేస్టేడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు , నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ గారు, అజ్మీరా శ్రీను ,ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు , వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ గుప్తా , పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి , నర్సంపేట పట్టణ బిజెపి నాయకులు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యా కళాశాలలో తరగతుల ప్రారంభానికి సిద్దం

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



నర్సంపేట**(గౌతమ్ న్యూస్):** నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో తరగతుల ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ అధికారులతో కలసి నూతనంగా నిర్మించిన జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏ బ్లాక్, సి బ్లాక్ భావనాలను, సమకూర్చిన, ఫర్నిచర్, పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళాశాల నిర్వహణ, ఆస్పత్రిలో సేవలందించేందుకు అవసరమైన బోధన, బోధనేతర సిబ్బంది, ఇతర మౌళిక వసతులు, పరికరాలు సమకూర్చుకొని ఈ విద్యా సంవత్సరం నుండి వైద్య తరగతులు, వైద్య సేవలు అందించుటకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ ను కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ దాస్, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పలత, టిజిఎం ఐడిసి ఈఈ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

నర్సంపేట **(గౌతమ్ న్యూస్):** వర్షాల సీజన్ కావడంతో విద్యార్థులకు అంటువ్యాధులు ప్రబలకుండ తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు. నర్సంపేట కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలికల రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థులు చదువుకునే తరగతి గదులు, భోజన శాల, వంటశాల, నిద్రించే గదులు, మరుగుదొడ్లు, తాగునీటి ప్లాంట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. టాయిలెట్ల వద్ద పరిశుభ్రత పాటించాలని అన్నారు.



పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫిర్యాదుల పెట్టె ను కలెక్టర్ స్వయంగా తెరచి ఫిర్యాదులను పరిశీలించారు. తరగతి గదిలోని డిజిటల్ క్లాస్ బోర్డును పరిశీలించి విద్యార్థులకు సిలబస్ ఎంత వరకు పూర్తి అయిందని ప్రశ్నించారు. ప్రధానంగా పాఠశాల పరిసరాలతో పాటు విద్యార్థులు నిద్రించే గదులు, టాయిలెట్లు, వంటశాలల్లో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలన్నారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున



పాఠశాల ఆవరణలో నీరు చేరి దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు వడ్డించే ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, మంచినీటి ప్లాంట్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ రక్షిత మంచినీరు అందించాలన్నారు. సకాలంలో సిలబస్‌ను పూర్తిచేసి ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, వార్డెన్ తదితరులు ఉన్నారు.

# వరదల్లో పార్టీల సమిష్టి బాధ్యత ఏది!



తెలుగు రాష్ట్రాల్లో నింగి నేల ఏకం చేసేలా కురిసిన కుండపోత వర్షం ప్రజలను బయట అడుగుపెట్టనివ్వలేదు. తినడానికి తిండి లేదు, తాగడానికి మంచినీళ్లు లేవు.దఈవరదలతో రోడ్లు, వంతెనలు, చెరువులు, ఆరుగాలం శ్రమించిన పంటలు, ఆస్తి నష్టంతో జనజీవనం ఛిద్రమైపోయింది. విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థల సంబంధాలు తెగిపోయాయి. జలప్రళయ బీభత్సంతో రెండు రాష్ట్రాల్లోని వరద ప్రాంతాల బాధిత జనం కట్టుబట్టలతో బిక్కుబిక్కు మంటూ ప్రాణభయంతో రక్షణ శిబిరాలకు తరలారు. ఆ ప్రజల కష్టాలు, పాట్లు మాటలకందనంత హృదయ విషాదకరంగా ఉన్నాయి. ఈ విలయతాండవం మూలంగా రెక్కాడితే డొక్కాడని పేదలు, చిన్న, సన్న కారు, మధ్యతరగతి వారు, ప్రధానంగా అన్నదాతలకు పంట నష్టం, ప్రాణనష్టం, ఆస్తుల విధ్వంసం జరగడంతో బోరున విలపిస్తున్నారు. ఇలా మరెందరినో దారుణంగా కోలుకోని దెబ్బతీసింది. బాధితులను ఆదుకోవడంలో రెండు రాష్ట్రాల సర్కారీ యంత్రాంగం నిద్రాహారాలు మాని చెమటోడ్చి పని చేస్తోంది. అంతవరకు బాధితులకు బాసటగా నిలవడం జాతి సమిష్టి బాధ్యత. కానీ స్వార్థశక్తులు శవాల మీద పేలాలేరుకునే దౌర్భాగ్య రాజకీయాలకు పాల్పడుతున్నారు. ఒకరిపై ఒకరు అనుచిత విమర్శలు, వెటకారాలు, అవహేళన కౌగిలిలో మానవ త్వం నలిగిపోతోంది. నాడు గల్లీ గల్లీ తిరిగి ఓట్ల కోసం భిక్షాటన చేసిన పార్టీలు, నాయకులు ప్రజలు కష్టకాలంలో ఉన్నవేళ వరద బాధి తుల వైపు కన్నెత్తి చూడని తీరు అమానుషం.

### పొలిటికల్ మైలేజ్ ఇప్పుడా

జాతి మొత్తంగా వరద బాధితులకు తోడ్పడాల్సిన సందర్భంలో రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలకు పాల్పడడం దారుణం. పొలిటికల్ మైలేజీ ఎన్నికల వేళ చేయాలి. ఈ విషా ద కాలంలో బాసటగా నిలవాలి. ప్రభు త్వాలు ప్రతిపక్షాలను కలుపుకొని పోవాలి. ప్రతిపక్షాలు ప్రభుత్వానికి సహకరించాలి. పాలకుల లోటుపాట్లను సద్విమర్శ చేయాలి. విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకోరాదు. పట్టణాలు, నగరాల్లోని చెరువులు, కుంటలు, నాలాలు, వరద నీరు నిల్వ ఉండే జల వనరులను దురాక్రమణ చేసి అక్రమ నిర్మాణాలను చేపట్టిన వారు, వారికి సహకరించిన గత పాలకుల మూలంగానే ఈ విపత్కర పరిస్థితి దాపురించింది. దీంతో వరద నీరు వెళ్లే దారి లేక నగరాలు, పట్టణాలు, జన ఆవాసాల్లోకి చేరి విధ్వంసం సృష్టించింది. పాలకులు బాధితులను ఆదుకుంటున్నారు.. వరద బాధితులకు సాయం అందించేందుకు కేంద్రం, పాలక, ప్రతిపక్షాలు, రాజకీయ పార్టీలన్నీ సమిష్టి బాధ్యతతో మానవత్వం చాటాలి.

### సాయపడిన చేతులకు నమస్సులు..

ఈ ఆపత్కాలంలో స్పందించి ఒక్కరోజు వేతనాన్ని మానవత్వంతో సాయంగా ప్రకటించిన ప్రభుత్వ యంత్రాంగం, సినిమా ప్రముఖులు, కొందరు నాయకులు, శక్తి మేరకు సహాయం చేస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు. కానీ రాజకీయ పార్టీలను, నాయకులను, దురాక్రమణ దారులను ఈ విపత్తు కదిలించలేదు. రాజకీయ పార్టీలు, నాయకు లు సేవ పేరుతో అధికారంలోకి వచ్చిన వారు, ఆకాశాహర్మ్యాల్లో విలాసవంతంగా జీవిస్తున్న వారిలో సామాజిక బాధ్యత, స్పృహ కానరావడం లేదు. ఆ సంపద ఎవరిది? ఈ ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన ధనం కాదా!. మీరు ఎవరూ సాయం చేయరా? స్వాతంత్ర్యానంతర పాలనలో అవినీతి పెరిగిపోయి, ఆర్థిక అసమానతల అగాధం పూడ్చలేని స్థాయికి వెళుతుంది. పాలనా వ్యవస్థ కుళ్లిపోతుంది. అలాంటి పరిణామాల మూలంగానే ఆ మధ్య శ్రీలంకలో, మొన్న బంగ్లా దేశ్‌లో తిరుగుబాటు పరిస్థితులు చూశాం. పాలకులారా మారండి జాతి సంపదను సమంగా పంచండి..

### ఇంకెప్పుడు సహాయపడతారు!

ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్టీలు పెట్టుకొని సేవపేరుతో, వంతుల వారీగా ఇన్నాళ్లు అధికారం చెలాయించింది ఎవరిని ఉద్ధరించడానికి, మీ ఆస్తులు పెంచుకోవడానికి తప్ప!. పార్టీలు, నాయకులు ఎన్నికల ముం దు ఎలక్టోరల్ బాండ్ల రూపంలో చేసిన కోట్ల రూపాయల చందాల దందా మరిచారా? ఇం దులో అన్ని పార్టీలు ఉన్నాయి. రెండు కమ్యూ నిస్టు పార్టీలు తప్ప. ఏఒక్క పార్టీ కానీ, ప్రధాన నాయకులు గాని అన్నమో రామ చంద్రా అని తల్లడిల్లిస్తున్న బాధిత ప్రజల కోసం సాయం చేయరా? ఈ ఆపద కన్నా పెద్ద విపత్తు ఏముంది? ఓట్ల నాడు ఇల్లు ఇల్లు తిరిగి కడుపులో తలపెట్టి, పొర్లు దం డాలు పెట్టి ఓట్లు వేయించుకున్న విషయం మరిచారా? నేడు ప్రజలు కష్టాల్లో ఉంటే తక్షణమే స్పందించి ఆదుకోవాల్సిన వేళ మీన మేషాలు లెక్కిస్తూ, నివేదికలు రావాలంటూ పరామర్శలు, ప్రవచనాలు వల్లిస్తూ కాలయాపన చేస్తున్నారు. ఇందులో అన్ని పార్టీలు బాధ్యులే, బాధితుల పక్షాన నిలబడాల్సిన చిత్తశుద్ధి ఏ ఒక్కరికి లేదు. స్వార్థంతో ఓటు బ్యాంకు, బురద రాజకీయాలు మానండి.. మానవత్వం చాటండి. తాత్కాలిక సాయం కాకుండా బాధితులు నిలదొక్కుకునేలా అం దించాలి. దురాక్రమణ దారుల నిర్మాణాలను కూల్చివేస్తూ ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఏర్పరచిన ప్రత్యేక హైడ్రాను రెండు రాష్ట్రాల తో పాటు జిల్లా కేంద్రాలకు విస్తరించి, నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. ఇన్నాళ్ల తిలా పాపం తలా పిడికెడు నుంచి విముక్తి కోసమైనా పార్టీలు, నాయకులు మద్దతు ఇచ్చి ఇలాంటి విపత్తులు పునరావృతం కాకుండా చూడడమే తక్షణ కర్తవ్యం. అలా కాని పక్షంలో ఆపత్కాలంలో తల్లడిల్లుతున్న ప్రజల ఓపిక శృతిమించితే తట్టుకోలేరు..

# ప్రభుత్వ పాలనపై.. ప్రజల సంతృప్తి!



తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు 9నెలలు గడుస్తున్నాయి. ఈ ప్రభుత్వం ఎలా పనిచేస్తుందనే విషయంపై రాష్ట్రవ్యాప్త చర్చలు మొదలైన నేపథ్యంలో రేవంత్‌రెడ్డి పాలన పట్ల ప్రజలు ఏమనుకుంటున్నారు వాస్తవానికి 9 నెలలు పెద్దలెక్కలోకి రాకపోయినా.. గత ప్రభుత్వం చేసిన విధ్వంస పాలన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి హయాంలో హైడ్రా కూల్చివేతలు, ప్రజల సంతృప్తి వంటివి ఇప్పుడు చర్చకు దారితీశాయి. హైడ్రా కూల్చివేతలు సాక్షాత్ కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు, సినీ స్టార్ నాగార్జున ఎన్. కన్వెన్షన్ సెంటర్ లాంటి బలవంతులతోటే మొదలు కావడం మామూలు విషయం కాదు. హైదరాబాద్ నగర సహజసిద్ధ ప్రకృతిని, పర్యావరణాన్ని పునరుద్ధరించే ప్రయత్నం రేవంత్ రెడ్డి దృఢ సంకల్పంతో మొదలు పెట్టారు. అలాగే మూసీ సుందరీకరణ కూడా చేపట్టి, విజయం సాధిస్తే తెలంగాణ చరిత్రలో రేవంత్ రెడ్డి వందల ఏళ్లు నిలిచిపోయే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఒక సర్వేలో రేవంత్ పాలనపై 72 శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసినట్టు వెల్లడయింది. ఇందుకు ప్రధానంగా పలు సంక్షేమ పథకాలు, రుణమాఫీకి తోడు హైడ్రా కూల్చివేతలతో ప్రజలకు చేరువైన ముఖ్యమంత్రిగా ఆయన భారీ ఆదరణ పొందడం విశేషం.

### 9.2 శాతం వృద్ధి రేట్‌తో

వాస్తవ స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి(జీఎస్‌డీపీ)లో తెలం గాణ దూసుకుపోతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి అర్థ భాగంలో 9.2 వృద్ధి రేటును సాధించినట్లు కేంద్ర గణాంకాలు చెబుతున్నాయి. కేంద్ర గణాంకాల శాఖ సెప్టెంబర్ 1వ తేదీన వెల్లడించిన వివరాల ఆధారం గా ఈ ఏడాది వృద్ధిరేటులో తెలంగాణ అత్యుత్తమ ప్రదర్శనను కనబర్చింది. జాతీయ వృద్ధిరేటు 8.2 ఉండగా.. తెలంగాణ 9.2 వృద్ధి రేటు నమోదు చేయడం గమనార్హం. 2024-25లో ఆరు నెలలు గడిచేసరికి జాతీయ వృద్ధి రేటు కంటే.. తెలంగాణ జీఎస్‌డీపీ ఏకంగా 1.0శాతం ఎక్కువ నమోదు కావడం విశేషం. ఈ ఆరు నెలల కాలంలో వృద్ధిరేటు అమాంతం పెరగడానికి, జీడీపీ వృద్ధిరేటులో కీలకమైన గ్రాస్ వాల్యూ యాడెడ్ (జీవీఏ)లో తమిళనాడు వాటా 53శాతం. జీవీఏలో సేవలు, తయారీ, తదితర ఉత్పత్తి రంగాలు ఉంటాయి. జీవీఏలో అతిపెద్ద వాటాదారు అయిన తమిళనాడు సేవల రంగం వాటా 9 శాతం కాగా.. తెలంగాణ 11శాతం వృద్ధిరేటును నమోదు చేసింది. తయారీ, రియల్ ఎస్టేట్ రంగాలు కూడా ఆశాజనకంగా ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. పారిశ్రామిక రంగం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, ఐటీ, బయోటెక్నాలజీ రంగాలు గణనీయమైన వృద్ధి రేటును సాధించడంలో దోహదపడ్డాయి.

### హైడ్రా దూకుడు..

హైడ్రా సీఎం రేవంత్ రెడ్డి సొంత ఆలోచన, అందుకే దీనికి అనేక అధికారాలు ఇచ్చి హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చేందుకు రేవంత్ దీనిని తీసుకొచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై 'హైడ్రా' ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. దీంతో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి కంటి మీద కునుకు లేకుండా పోయింది. హైడ్రా కూల్చివేతలపై ఓ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ 'నేను శ్రీకృష్ణుని ప్రబోధాన్ని అనుసరిస్తాను సరస్సుల సమీపంలో నిర్మించిన కొన్ని ఫామ్‌హౌస్‌లు మురుగునీటిని గండిపేట్ వంటి తాగునీటి వనరులలోకి విడుదల చేస్తాయి. ఇవి నగరంలోని కొన్ని ప్రాంతాలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు అందుకే తమ ప్రభుత్వం వీటిని అణిచివేస్తుందని ఇలా చేయకపోతే ప్రతినిధిగా తాను విఫలం చెందినట్లే గదా అని వేదనతో మాట్లాడారు.

### రైతుల రుణమాఫీ

రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామని 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పారు. అయితే ఆర్థిక నిపుణులు కష్టమని చెప్పినను, ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయనీ తెలిసినప్పటికీ. ఇచ్చిన మాటకు కట్టుబడి, రాహుల్‌గాంధీ మాట ఇచ్చారంటే అది చేసి తీరుతారన్న నమ్మకం కలిగించడం కాంగ్రెస్ పార్టీ బాధ్యత. రైతులను మభ్యపెట్టకుండా ఏక మొత్తంలో రూ. 2లక్షల రుణమాఫీ చేయడం విశేషం.

### డ్రగ్స్‌పై నిరంతర నిఘా!

తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశంలోనే డ్రగ్స్ పెనుముప్పు. ఇంతకుముందు డ్రగ్స్‌ను ప్రత్యేక ప్రదేశాల్లో మాత్రమే విక్రయించేవారు. కానీ పరిస్థితులు మారాయి అవి ప్రతిచోటా అందుబాటులో ఉన్నాయి. స్కూల్ స్థాయి వరకు చేరిపోయిన డ్రగ్స్‌ని నియంత్రణ చేయకపోతే భవిష్యత్తు తరాలు పూర్తిగా నాశనం అయ్యే అవకాశం ఉందని ప్రభుత్వం అభిప్రాయపడి డ్రగ్స్ కట్టడి కోసం ప్రభుత్వం నార్కోటిక్ బ్యూరోని ఏర్పాటు చేసింది. దీనికి డీజీ స్థాయి అధికారులు నియమించింది. పెద్ద ఎత్తున నిధులతో పాటు సిబ్బందిని కేటాయించింది. మరోవైపు అప్పటికప్పుడు పరీక్షలు చేసి నివేదికలు ఇచ్చే డ్రగ్స్ కిట్లను కూడా నార్కోటికి బ్యూరో అందించింది. మరోవైపు నార్కోటిక్ బ్యూరోకు పూర్తి స్వేచ్ఛనిచ్చింది. దీంతోపాటు డ్రగ్స్ అమ్మకం కొనుగోలు దారులపై నిఘా పెట్టేందుకు అవసరమైన వ్యవస్థను కూడా ఏర్పాటు చేసింది. గత తొమ్మిది నెలల కాలంలో ఊహిం చనీ రీతిలో నార్కోటిక్ బ్యూరో ఫలితాలు సాధించింది.

### ఆహార భద్రతపై నజర్!

రాష్ట్రంలో కల్తీ ఫుడ్ పెరిగిపోతున్నది. పాలు, అల్లం వెల్లుల్లి పేస్ట్, వంట నూనె, ఐస్ క్రీమ్స్, కూల్ డ్రింక్స్.. ఇట్ల ప్రతీది కల్తీ అవుతున్నది. ఆహార పదార్థాల్లో కల్తీని అరికట్టడంలో సర్కార్ విఫలమవుతున్నది. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఫుడ్ సేఫ్టీ విషయంలో మన రాష్ట్రం చివర్లో ఉన్నది. ఫుడ్ సేఫ్టీలో 17 పెద్ద రాష్ట్రాలతో పోలిస్తే 15వ స్థానానికి దిగజారింది. అంటే కల్తీ ఫుడ్ ఎక్కువున్న రాష్ట్రాల జాబితాలో టాప్ -3లో ఉన్నది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ఇటీవల విడుదల చేసిన రిపోర్టులో ఈ విషయం వెల్లడైంది. దేశవ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీపై సర్వే చేసిన ఎఫ్ఎస్ఎస్ఏఐ. పెద్ద రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వారీగా రిపోర్టులు ఇచ్చింది. పెద్ద రాష్ట్రాల జాబితాలో ఒడిశా, ఉత్తరప్రదేశ్, అస్సాం, ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాల కంటే తెలంగాణలో ఫుడ్ కల్తీ ఎక్కువగా ఉన్నట్టు రిపోర్టులో తేలింది. మరోవైపు ఫుడ్ క్వాలిటీ చెకింగ్‌లోనూ రాష్ట్రం వెనుకబడిందని వెల్లడైంది. ఆహార భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఆహార భద్రత విషయంలో రాజీపడబోమని ప్రభుత్వం సీరియస్‌గా పని చేస్తోంది.

## వైసీపీ నేతలపై కేసులు పెట్టి ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యం..



**అమరావతి,:** చంద్రబాబు ప్రభుత్వంపై మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుడమేరు, కృష్ణానది వరదలను వైసీపీ నేతలపై కక్ష తీర్చుకోవటానికి చంద్రబాబు ఉపయోగించటం దురదృష్టకరమని ఆరోపించారు. ప్రకాశం బ్యారేజ్?ను 3 బోట్లు ఢీకొన్న ఘటనకు వైసీపీ కుట్ర కారణమని చంద్రబాబు అపవాదు వేస్తున్నారని అన్నారు. వైసీపీ నేతలపై కేసులు పెట్టి ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని అంబటి రాంబాబు పేర్కొన్నారు. గతంలో లేనంత వరద వల్ల ఎగువ నుంచి ప్రవాహంతో వందల బోట్లు కొట్టుకు వచ్చాయి.. దిగువకు చిన్న బోట్లు బ్యారేజ్ నుంచి కిందకి కొట్టుకు పోతే, పెద్దగా ఉన్న 3 బోట్లు మాత్రం బ్యారేజ్ దగ్గర చిక్కుకు పోయాయన్నారు. పోలీసులు ఈ కేసులో అరెస్ట్ చేసిన కోమటి రాము.. టీడీపీ ఎన్నారై విభాగానికి చెందిన కోమటి జయరాం బంధువు అని తెలిపారు. లోకేష్ తో ఫోటో దిగిన ఉషాద్రి కూడా వైసీపీ నేతగా చెబుతున్నారని అంబటి రాంబాబు మండిపడ్డారు. అలాగే.. నందిగామ సురేష్, తలశిల రఘురాం మీద మళ్ళీ కేసులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. జగన్ కు సన్నిహితంగా ఉండే వారిని అరెస్ట్ చేయాలని.. చంద్రబాబు చేసే చౌకబారు ఎత్తుగడలతో మీరే భ్రష్టు పడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు వరద వస్తుందని ముందే హెచ్చరిక చేయాల్సిన ప్రభుత్వం.. ఆ పని చేయలేదని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ.. ఏపీలో జనసేన అండగా, చంద్రబాబు ఇలా చేయటానికి ప్రధాన కారణం జగన్ అని అంబటి రాంబాబు తెలిపారు. జగన్ అంటే చంద్రబాబుకు భయం.. ఈ ఎన్నికల్లో గెలుపు తమ సొంత గెలుపు కాదని.. అందరిదీ అనే విషయం చంద్రబాబుకి తెలుసన్నారు. జగన్ వెనుక 40 శాతం ఓటు బ్యాంక్ ఉండటంతో వైసీపీని అణిచివేయాలని చంద్రబాబు ఆలోచన అని పేర్కొన్నారు. పడవలకు వేసే సహజ రంగులను వైసీపీకి ముడి పెడుతున్నారని.. వరదలు వచ్చి 10 రోజులు గడుస్తున్న బాధితులకు సాయం అందటం లేదని అంబటి రాంబాబు పేర్కొన్నారు.

## రెండో జాబితాను విడుదల చేసిన ఆప్.. 9 మంది ప్రకటన




**న్యూఢిల్లీ,:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే మరో జాబితాను ఆమ్ ఆద్మీ పార్టీ విడుదల చేసింది. మంగళవారం తొమ్మిది మందితో కూడిన రెండో జాబితాను ఆప్ విడుదల చేసింది. సోమవారం 20 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా.. తాజా జాబితాతో కలిపి మొత్తం 29 స్థానాలకు అభ్యర్థులను ఆప్ వెల్లడించింది. హర్యానా.. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సొంత రాష్ట్రం. హర్యానాలో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇప్పటి వరకు 29 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇంకా 61 స్థానాలకు ఆప్ అభ్యర్థులను వెల్లడించాల్సి ఉంది. కాంగ్రెస్‌తో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ బరిలోకి దిగాలని భావించింది. ఇందుకోసం పలుమార్లు రెండు పార్టీల మధ్య సుదీర్ఘ మంతనాలు జరిగాయి. అయినా కూడా చర్చలు ఫలించలేదు. ఆప్ 10 స్థానాలు కోరితే.. కాంగ్రెస్ మాత్రం సింగిల్ డిజిట్‌కే పరిమితం చేసింది. కేవలం 5-6 స్థానాల కంటే ఎక్కువ సీట్లు ఇవ్వలేమని తేల్చిచెప్పింది. దీంతో ఆప్ ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయం తీసుకుంది. సోమవారం 20 మందిని ప్రకటించగా.. మంగళవారం మరో 9 మంది అభ్యర్థులను వెల్లడించింది. కాంగ్రెస్, బీజేపీ కూడా రెండు జాబితాలను విడుదల చేసింది. మరో జాబితా విడుదలకు కాంగ్రెస్ రెడీ అవుతోంది. అయితే ఎంపీలు.. ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తామని పట్టుబడుతున్నారు. ఈ నేపథ్యంలో హైకమాండ్ తర్జనభర్జన పడుతోంది. త్వరలోనే కాంగ్రెస్ మూడో జాబితా కూడా విడుదల కానుంది. ఇక బీజేపీ కూడా మంగళవారం రెండో జాబితా విడుదల చేసింది. 21 మందితో కూడిన లిస్టును ప్రకటించింది. మొత్తం బీజేపీ 88 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇంకా రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. అక్టోబర్ 5న పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 8న ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి.

## సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరివిగా విరాళాలు




**అమరావతి,:** ఏపీ వరదలు ముంచెత్తాయి.. ముఖ్యంగా విజయవాడ నగరాన్ని భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేశాయి.. వరదలతో అపార నష్టం జరిగింది.. అంచనా వేస్తుంటే.. నష్టం పెరిగిపోతూనే ఉంది.. ఓవైపు ప్రజల ఆస్తులు.. వాహనాలు.. పంటలు.. విద్యుత్ వ్యవస్థ.. రవాణా వ్యవస్థ.. మున్సిపల్ వ్యవస్థ.. పంచాయతీరాజ్ వ్యవస్థ.. ఇలా అనేక రకాలుగా భారీ నష్టాన్ని చవిచూడాల్సిన వచ్చింది.. అయితే, మేం ఉన్నామంటూ దాతలు ముందుకు వస్తున్నారు.. సినీ, రాజకీయ ప్రముఖులు.. ఉద్యోగులు.. సంఘాలు.. రాజకీయ పార్టీలు.. వ్యక్తులు.. సంస్థలు.. సీఎం సహాయ నిధికి విరాళాలు ఇస్తున్నారు.. ఇక, ఈ రోజు కూడా సీఎం సహాయ నిధికి భారీగా విరాళాలు వస్తున్నాయి.. మంత్రి గొట్టిపాటి రవి నేతృత్వంలో సీఎం చంద్రబాబును కలిశారు విద్యుత్ ఉద్యోగుల జేఏసీ.. తమ ఒక్క రోజు జీతాన్ని సీఎం రిలీఫ్ ఫండ్ కు విరాళంగా ఇచ్చారు.. రూ.10.60 కోట్లని వరద సాయంగా అందజేశారు.. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి మాట్లాడుతూ.. వరదల్లో విద్యుత్ ఉద్యోగులు కష్టపడి పని చేశారు. విద్యుత్ పునరుద్ధరించడంలో విద్యుత్ ఉద్యోగులు అద్భుతంగా పని చేశారు. వరద బాధితులకు సేవలతో పాటు.. వరద సాయం కింద ఒక్క రోజు జీతాన్ని ఇచ్చారు. చంద్రబాబు పడుతున్న కష్టానికి ఊడతా భక్తిగా విద్యుత్ ఉద్యోగులూ చేయూనిచ్చారనరి పేర్కొన్నారు మంత్రి గొట్టిపాటి రవి. మరోవైపు.. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నేతృత్వంలోని సర్వేపల్లి నియోజకవర్గ పారిశ్రామిక వేత్తలు సీఎం చంద్రబాబును కలిశారు.. రూ. 2.97 కోట్ల మేర నిధులు వరద సాయం కింద సీఎం రిలీఫ్ ఫండ్ కు అందించారు సోమిరెడ్డి నేతృత్వంలోని పారిశ్రామిక వేత్తలు. వరద బాధితుల్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు సర్వేపల్లి పారిశ్రామికవేత్తలు. ముఖ్యమంత్రి సహాయ నిధికి జెమినీ ఎడిబుల్ ఆయిల్స్ అండ్ ఫాట్స్ లిమిటెడ్ రూ.2 కోట్ల విరాళం.. seil semcorp థర్మల్ పవర్ ప్రాజెక్టు తరఫున మరో రూ.50 లక్షల విరాళం.. ఇతర పామాయిల్ పారిశ్రామిక వేత్తలు నుంచి దాదాపు మరో రూ. 47 లక్షలు విరాళం కలిపి మొత్తం రూ. 2.97 కోట్లు సీఎం చంద్రబాబుకు అందజేశారు.. కనివినీ ఎరుగని రీతిలో వరద వచ్చింది. ఒక్క రోజులోనే 30-40 సెంటి మీటర్ల మేర వర్షం కురిసింది. కేంద్రం కూడా పెద్ద ఎత్తున స్పందించి సాయం అందిస్తుందని ఆశిస్తున్నాం. ప్రతి ఒక్కరూ వరద సాయం అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు సోమిరెడ్డి.. ఇక, సీఎం చంద్రబాబును కలిశారు ఎక్సైజ్ శాఖ ఉద్యోగుల జేఏసీ తమ వంతు సాయంగా వరద సాయం అందించారు ఎక్సైజ్ ఉద్యోగులు. మా శాఖ నుంచి రూ. 2.70 కోట్ల మేర వరదబాధితులకు సాయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందించారు ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో 10వ రోజు సహాయక చర్యలు..



**అమరావతి,:** వరద ప్రభావిత ప్రాంతాల్లో 10వ రోజు అందుతున్న సహాయక చర్యలపై సమీక్ష నిర్వహించారు సీఎం చంద్రబాబు నాయుడు.. సంబంధిత అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఉత్తరాంధ్ర జిల్లాలు, కాకినాడ, తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి భారీవర్షాలు, ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా కలెక్టర్లు.. అధికారులకు కీలక సూచనలు చేశారు సీఎం చంద్రబాబు.. వరద ముంపుపై ఎన్యుమరేషన్ రేపు సాయంత్రానికి పూర్తి చేయాలి. ఏ ఒక్కరూ మిస్ అవ్వకుండా ఎమ్యునరేషన్ జాగ్రత్తగా చేయాలన్నారు చంద్రబాబు.. ఈ రోజు సాయంత్రానికి వీధుల్లో నీళ్లన్నీ క్లియర్ అయిపోతాయి. పారిశుధ్యం పనులు నిరంతరం కొనసాగాలన్న ఆయన.. నిత్యవసర సరుకులు పంపిణీ బాగా జరుగుతోంది. నేటి సాయంత్రానికి సరుకుల పంపిణీ కూడా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.. విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొంటే ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించగలుగుతాం. మనది తుఫాన్లు అధికంగా ఉండే ప్రాంతం.. దానికి అనుగుణంగా సమర్థవంతంగా ఎదుర్కొనేలా వ్యూహం సిద్ధం చేసుకోవాలన్నారు.. ఇక, వర్ష సూచన ఉన్న జిల్లాల అధికారులను ముందుగానే అలెర్ట్ చేయడం వల్ల ప్రాణనష్టం తప్పిందని సీఎం చంద్రబాబుకు తెలిపారు ఆయా జిల్లాల అధికారులు. ఉత్తరాంధ్ర జిల్లాలు, ఈస్ట్, అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతామారామరాజు, కాకినాడ జిల్లాల్లో ముందస్తు చర్యలతో పరిస్థితులు సాధారణంగానే ఉన్నాయనా ఆయా జిల్లాల కలెక్టర్లు వెల్లడించారు.. అయితే, జిల్లా కలెక్టర్లు అప్రమత్తత కొనసాగాలన్న సీఎం చంద్రబాబు నాయుడు.. ఏజెన్సీ ప్రాంతాల్లో వర్షాలు, వాగులు, వంకల పరిస్థితిపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు..

# ఈ రిజర్వేషన్ బడుగులకు శాపం!




ఈడబ్ల్యూఎస్" అంటే, ఉన్నత కులాల్లో ఆర్థిక వెనుకబాటు ఆధారంగా విద్య, ఉద్యోగాలలో ఇచ్చే రిజర్వేషన్. వీరికి మొత్తం ఉద్యోగాలలో 10శాతం రిజర్వేషన్లు ఇస్తున్నారు. సమాజంలో 5శాతం ఉన్న వారికి 10శాతం రిజర్వేషన్లు ఇవ్వ దం దుర్మార్గం. దీనివల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అవకాశాలు కోల్పోతున్నారు. ఎస్సీ, ఎస్టీలకు వారి జనాభా నిష్పత్తిలో రిజర్వేషన్లు ఉండగా, సమాజంలో 52 శాతం పైగా ఉన్న బీసీలకు 26శాతం మాత్రమే రిజర్వేషన్లు ఉన్నాయి. ఉదాహరణకు "ఈడబ్ల్యూఎస్" రిజర్వేషన్ పొందిన మహిళా అభ్యర్థి, ఎస్సీ మహిళా అభ్యర్థి కన్నా తక్కువ మార్కులు తెచ్చుకున్నా ఉద్యోగం పొందుతుంది. ఇటీవల తెలంగాణా పోలీస్ ఉద్యోగ నియామక పరీక్షలలో, గురుకుల ఉద్యోగ పరీక్షలలో ఇది నిరూపితమైంది. ఈడబ్ల్యూఎస్ వారికి రిజర్వేషన్లు ఇవ్వటం వల్ల మెరిట్ తెచ్చుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు ఓపెన్ కేటగిరీలలో అవకాశాలు కోల్పోతున్నారు. వీరు మెరిట్‌తో ఓపెన్ కేటగిరీలో ఉద్యోగం పొందినప్పుడే, ఇదే కేటగిరీలోని కింది అభ్యర్థులకు వారి కేటగిరీలో ఉద్యోగం దక్కు తుంది. కానీ ఈడబ్ల్యూఎస్ విధానం వల్ల ఓపెన్ కేటగిరీలో సెలెక్ట్ కావాల్సిన ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ అభ్యర్థులు కిందికి దిగి వారి రిజర్వేషన్ కేటగిరీలోకి వెళ్లవలసి వస్తుంది. ఫలితంగా కొంచం తక్కువ మార్కులు వచ్చి బోర్డర్‌లో సెలెక్ట్ కావలసిన రిజర్వుడ్ కేటగిరీ అభ్యర్థులు ఉద్యోగం పొందలేకపోతున్నారు.


### బీసీల పిల్లలకు తీవ్ర అన్యాయం

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయకపోతే భవిష్యత్‌లో అత్యున్నత ఉద్యోగాలల్లో వెనుకబడిన కులాల వారు ఉండరు. ఆ ఉద్యోగాలలో సింహభాగం అగ్రకులాలవారే దక్కించుకుంటారు. పాలకులంతా అగ్రకులాల వారే కావడంతో, ఈ రిజర్వేషన్‌లపై ఏమీ మాట్లాడటం లేదు. న్యాయస్థానాలలో కూడా అడ్డు లేకుండా ఉత్తర్వులు పొందారు. బడుగు, బలహీన కులాలకు చెందిన నాయకులు, మేధావు లు ఈ రిజర్వేషన్‌లకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా బీసీ నాయకులు ఉద్యమించాలి. ఎస్సీ, ఎస్టీలకు, వారి జనాభా నిష్పత్తిలో రిజర్వేషన్లు ఉన్నాయి, అగ్రకులాల వారికి ఈడబ్ల్యూఎస్ రూపంలో వారి జనాభాకు మించి రిజర్వేషన్లు ఉన్నాయి. కానీ బీసీలకు మాత్రం వారి జనాభాలో సగం రిజర్వేషన్లు మాత్రమే ఉన్నాయి. దీనివల్ల భవిష్యత్తులో విద్యా, ఉద్యోగాలలో బీసీ పిల్లలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది.

### బీసీ కులగణన తప్పనిసరి!

జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలి. బీసీ కులగణన జరగాలి, అప్పుడే అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేస్తాయి. చట్టసభలలో అగ్ర కులాలు ఉన్నంత కాలం బీసీలకు ఏ రంగంలో కూడా న్యాయం జరగదు. కాబట్టి అగ్ర కులాల వారిని చట్ట సభలకు పంపే ఓటును అగ్రకులాలకు వేయకుండా నిరాకరించాలి. అప్పుడు మాత్రమే బీసీలకు న్యాయం జరుగుతుంది.

# పావురాల నుంచి డాల్ఫిన్ల దాకా..



### గూఢచారులుగా జంతువులు, పక్షులు

బెలుగా జాతికి చెందిన అరుదైన పెద్ద గూఢచారి తిమింగలం 'హవాల్దిమీర్'దక్షిణ నార్వే తీరంలో బుల్లెట్ గాయాలతో విగతజీవిగా కనిపించడం ఇటీవల అంతర్జాతీయ వార్తాంశంగా నిలిచింది. దీంతో అసలు మనిషి ఇంతవరకు ఏ జాతుల జీవులను నిఘా కోసం గూఢచారులుగా వినియోగించుకున్నాడన్న చర్చ మొదలైంది. గూఢచారులుగా ఈ జంతువులు నిర్వర్తించిన విధుల్లేంటి. వాటిల్లో అత్యుత్తమ గూఢచారి ఏది? వంటి ఆసక్తికర అంశాలపై ఇప్పుడు ఓ లుక్కేద్దాం..

### గూఢచార జీవులు...

అత్యాధునిక పరికరాలు, చిన్న నిఘా కెమెరాలు రాకముందు సుదూర ప్రాంతాలకు రహస్య సమాచారాన్ని సురక్షితంగా చేరవేయడం ఓ సవాలుగా ఉండేది. దీంతో సందేశాలు పంపడానికి పావురాలను ఉపయోగించేవారు. మొదటి ప్రపంచ యుద్ధం సమయంలో నిఘా కోసం జర్మన్ సైన్యం ప్రత్యేకంగా బుల్లి కెమెరాలు రూపొందించి వాటిని పావురాలకు కట్టింది. వాటిల్లో రికార్డయ్యే సమాచారంతో శత్రు జాడ తెల్సుకునేది. రెండో ప్రపంచ యుద్ధంలో మిత్రరాజ్యాలూ గూఢచర్యానికి పావురాలనే నమ్ముకున్నాయి. 1970లలో అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ(సీఐఏ) తన ప్రత్యేక నిగా ఆపరేషన్ 'టకానా'లో భాగంగా బుల్లి కెమెరాలు అమర్చిన పావురాలను సోవియట్ రష్యాలోకి పంపింది. ఇలా పావురాలు మాత్రమే కాదు.. పిల్లులు, తిమింగలాలు, డాల్ఫిన్లు, ఇంకొన్ని రకాల పక్షులు, చనిపోయిన జంతువులు కూడా కోవర్ట్ ఆపరేటర్లుగా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాయి.

### డాల్ఫిన్లతో ప్రత్యేకంగా..

ప్రచ్ఛన్న యుద్ధ సమయంలో సోవియట్ నావికాదళం సముద్ర క్షీరదాలతో వివిధ కార్యక్రమాలను చేపట్టింది. వీటిలో ఒకటి డాల్ఫిన్లకు శిక్షణ ఇవ్వడం. అమెరికా నావికాదళం సముద్ర క్షీరదాల కార్యక్రమం(ఎంఎంపీ) కింద సముద్రజలాల్లో నిఘా కోసం డాల్ఫిన్లను ఉపయోగించింది. 1960లలో ప్రాజెక్ట్ ఆక్సిగాస్‌లో భాగంగా శత్రు నౌకలకు పేలుడు పరికరాలను అమర్చేందుకు సీఐఏ డాల్ఫిన్లకు శిక్షణ ఇచ్చింది. ఈ కార్యక్రమానికి సముద్రాల్లో స్వేచ్ఛగా తిరిగే రెండు 'బాటిల్‌నోస్'డాల్ఫిన్లను ఉపయోగించారు. ప్రపంచంలోని అత్యంత తెలివైన జంతువులుగా డాల్ఫిన్లు ప్రసిద్ధి చెందాయి. క్రిమియాలోని సెవాస్టోపోల్ నల్లసముద్రంలోని నౌకాదళ స్థావరంలో శత్రు డైవర్లను గుర్తించడానికి, ఎదుర్కోవడానికి డాల్ఫిన్లకు శిక్షణ ఇచ్చేందుకు రష్యా గత సంవత్సరం ఒక క్షీరద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని బ్రిటిష్ ఇంటెలిజెన్స్ నివేదిక బహిర్గతంచేసింది. 2023 ఏప్రిల్ నుంచి జూన్ వరకు సెవాస్టోపోల్ నౌకాశ్రయంలో తేలియాడే క్షీరదాల బోనుల సంఖ్య గణనీయంగా పెరిగినట్లు బ్రిటిష్ సైనిక నిఘా ఉపగ్రహ చిత్రాల్లో వెల్లడైంది.

### పిల్లుల చెవులకు మైక్రో ఫోన్లు

పిల్లులను తెలివైన జంతువులుగా భావిస్తారు. సీఐఏ 1960వ దశకంలో పిల్లులను ఉపయోగించి 'ఆపరేషన్ అకౌస్టిక్ కిట్టీ'అనే ప్రాజెక్టును అభివృద్ధి చేసింది. దీని కోసం 2 కోట్ల డాలర్లు ఖర్చు చేసింది. ప్రాజెక్టులో భాగంగా పిల్లుల చెవుల్లో మైక్రోఫోన్లను ఏర్పాటు చేసింది. ఇవి సోవియట్ దౌత్యవేత్తలు, ఏజెంట్ల సంభాషణలను రహస్యంగా రికార్డ్ చేస్తాయి. పిల్లి పెంపుడు జంతువు. అది బహిరంగ ప్రదేశాలు, కొన్ని రహస్య ప్రదేశాల్లో అవి ప్రత్యక్షమవడం శత్రు దేశాలకు అనుమానాలు పెంచే అవకాశం ఉంటుంది. అదీగాక పిల్లులను నియంత్రించడం అంత సులభం కాదు. శిక్షణాసమయంలో వాటిని శిక్షకులు నియంత్రించలేక చేతులెత్తేశారు. పిల్లులు వాటికి సూచించిన ప్రాంతాలకు కాకుండా తమకిష్టమైన ప్రదేశాల్లో చక్కర్లు కొట్టాయి. దీంతో చేసేదిలేక చివరికి 1967లో ఈ కార్యక్రమానికి ఫుల్‌స్టాప్ పెట్టేశారు.

### టాప్ ఏజెంట్.. పావురం

పిల్లులు, చనిపోయిన ఎలుకల వంటివాటిని రంగంలోకి దింపి పని కానిచ్చినప్పటికీ వివిధ దేశాల నిఘా సంస్థలు శతాబ్దాలుగా ఎక్కువ నమ్మకం పెట్టుకున్నది పావురం మీదనే. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో బ్రిటిష్ ఇంటెలిజెన్స్ నిర్వహించిన అత్యంత విజయవంతమైన గూఢచారి కార్యక్రమం 'ఆపరేషన్ కొలంబా'పావురాలతోనే విజయంవంతమైంది. జర్మన్ సైనిక కార్యకలాపాలను, సున్నితమైన సైనిక స్థానాలపై నిఘాను హోమింగ్ జాతి పావురాలు సేకరించాయి. పేపర్‌పై రాసిన సందేశాలను సూక్ష్మ డబ్బాల్లో పెట్టి పక్షి కాలికి కట్టేశారు. ఈ రహస్య సందేశాలలో నాజీ దళాల కదలికలు, నాజీల కొత్త ఆయుధాలపై నివేదికలు, ప్రణాళికాబద్ధమైన రాకెట్ దాడుల వివరాలను వేగులు సేకరించి పావురాల ద్వారా ప్రధాన కేంద్రానికి రహస్యాన్ని పంపేవారు. రచయిత గోర్డాన్ కోరేరా 'ఆపరేషన్ కొలంబా: ది సీక్రెట్ పీజియన్ సర్వీస్'పుస్తకంలో ఇలాంటి ఎన్నో వివరాలు ఉన్నాయి. బ్రిటిష్ ఇంటెలిజెన్స్ 1941 నుంచి 1944 మధ్య నాజీ ఆక్రమిత ఐరోపాపై 16,000 హోమింగ్ జాతి పావురాలను వాడారు. అన్నింటికన్నా ముఖ్యంగా పక్షుల ద్వారా గూఢచర్యం విజయవంతంకావడంతో నూతన టెక్నాలజీలకూ కపోతమే స్ఫూర్తిగా నిలిచింది. గత నెలలో చైనా అచ్చం పావురంలాగా ఉండే చిన్నపాటి నిఘా డ్రోన్‌ను ఆవిష్కరించడం తెల్సిందే.

### గూఢచార పావురాలని...


భారత ఉపఖండంలో సందేశాలను పంపించడానికి పావురాలను ఉపయోగించినట్టుగా చరిత్ర చెబుతోంది. 2020 మేలో కశ్మీర్‌లోని ఓ గ్రామంలో నంబర్ల సెట్ ఉంగరం కలిగిన పావురం కనిపించింది. దానిని పట్టుకున్న గ్రామస్తులు పోలీసులకు అప్పగించారు. పాకిస్తాన్‌కు చెందిన గూఢచారి పావురమై ఉంటుందని, దానిపై ఉన్నది కోడ్ అని అనుమానించిన పోలీసులు.. డీ క్రిప్ట్ చేయడానికి ప్రయత్నించారు. చివరికది గూఢచారి పావురం కాదని తేలడంతో విడిచిపెట్టారు. 2016 అక్టోబర్‌లో భారత ప్రధానిని బెదిరిస్తూ మరో పావురం కనిపించింది. పంజాబ్‌లోని పఠాన్ కోట్‌లో ఈ పావురాన్ని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. 2023 మేలో ముంబైలో దొరికిన పావురాన్ని చైనా గూఢచారిగా అనుమానిస్తూ ఎనిమిది నెలల పాటు బోనులో ఉంచి దాని ఆనుపానాలు సేకరించారు. ఆ పావురం కాలుకు ఉంగరాలు కట్టి, దాని రెక్కల కింది భాగంలో చైనీస్ భాషలో ఏదో రాశారు. అయితే అది తైవాన్‌లో రేసింగ్ పోటీలో పాల్గొన్న పక్షి అని ఫిబ్రవరిలో తేలడంతో ఎట్టకేలకు దానిని అధికారులు వదిలేశారు.

# 70 ఏళ్ల వయసులో మెడికల్ గ్రాడ్యుయేట్‌గా

## రికార్డు సృష్టించిన మలేసియా వ్యక్తి తోహ్ హాంగ్‌కెంగ్



వయసు అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమే. అనుకున్న లక్ష్యం సాధించేందుకు వయసు ఏమాత్రం అడ్డురాదని మలేసియాకు చెందిన 70 ఏళ్ల తోహ్ హాంగ్‌కెంగ్ నిరూపించారు. ఇప్పటికే రిటైర్డ్ అయిన తోహ్ ఇటీవల మెడికల్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఔరా అనిపించారు. 70 ఏళ్ల వయసులో మెడిసిన్ చేసి ప్రపంచంలో అత్యంత ఎక్కువ వయసులో మెడిసిన్ చేసిన వారిలో ఒకరిగా తోహ్ రికార్డ్ సృష్టించారు. శంకర్ దాదా ఎంబీబీఎస్ గుర్తుందా..! చిరంజీవి స్టైల్‌గా క్లాస్‌లోకి వస్తుంటే అందరూ ఆయనను ప్రొఫెసర్ అని పొరబడతారు. ఫిలిప్పీన్స్‌లోని సెబులో ఉన్న సౌత్ వెస్ట్రన్ యూనివర్సిటీ పీహెచ్ ఎంఏ విద్యార్థులు సైతం తోహ్ మొదటిసారి క్లాసులో అడుగుపెట్టినప్పుడు అలాగే అనుకున్నారు. కానీ తోటి విద్యార్థి అని తర్వాత తెల్సుకుని ఆశ్చర్యపోయారు. ఇప్పుడు ఆయనను 'సర్ తోహ్'అంటూ గౌరవంగా పిలుచుకుంటున్నారు. అయితే ఆయన చిన్నతనం నుంచే డాక్టర్ కావాలనేమీ కలలు కనలేదు. అప్పటికే ఆర్థికశాస్త్రం, రసాయన శాస్త్రం, ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ చదివేశారు. తర్వాత ఆయన మనసు మెడిసిన్ వైపు మళ్లింది. 2018లో కిర్గిజిస్తాన్ విహారయాత్రలో ఉండగా ఇద్దరు యువ భారతీయ వైద్య విద్యార్థులను కలిశారు. ఆ పరిచయం ఆయనను వైద్య విద్య పట్ల అమితాసక్తిని పెంచిందని తోహ్ చెప్పారు. 2019లో కార్పొరేట్ ప్రపంచం నుంచి పదవీ విరమణ పొందాక మెడిసిన్ ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యారు. కానీ అన్నిచోట్లా వైద్యవిద్య చదవడానికి వయోపరిమితి అడ్డుగా ఉందని తర్వాత అర్థమైంది. ఈ వయసులోనూ తనను మెడిసిన్ చదివేందుకు అనుమతించే కాలేజీ కోసం తెగ తిరిగారు. అయితే తమ పని మనిషి కూతురు చదివిన ఫిలిప్పీన్స్‌లోని వైద్య పాఠశాలలో వయోపరిమితి లేదని తెలుసుకుని ఎగిరి గంతేశారు. వెంటనే దరఖాస్తు చేసుకోవడం, ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూ, తర్వాత సెలక్షన చకచకా జరిగిపోయాయి. పెట్టే బేడా సర్దుకుని అక్కడికి వెళ్లిపోయి స్కూల్లో చేరారు. 2020లో కరోనా విజృంభించడంతో



హాంకాంగ్‌కు మకాం మార్చేసి తన క్లాసులన్నీ ఆన్‌లైన్‌లో విన్నారు. కుటుంబం, సహాధ్యాయిల సహకారంతో గత జూలైలో మెడిసిన్ పట్టా అందుకున్నారు. రెసిడెన్సీ అనుభవంతో పూర్తిస్థాయి లైసెన్సడ్ డాక్టర్‌గా మారడానికి ఆయనకు మరో పదేళ్లు పట్టొచ్చు.

### విదేశీ విద్యార్థుల ట్యూషన్ ఫీజుల కోసం..

మెడికల్ బోర్డు పరీక్ష కోసం ఏడాది పాటు ఇంటర్న్‌షిప్, మరింత అధ్యయనం అవసరం. దానికి బదులుగా అతను హాంకాంగ్‌లో స్నేహితుడి సంస్థ అలెర్జీ అండ్ ఇమ్యునాలజీ డయాగ్నస్టిక్స్‌లో కన్సల్టెంట్‌గా పని చేయాలని యోచిస్తున్నారు. తనలాగా మెడిసిన్ చేస్తున్న పేద పిల్లలకు సాయం చేద్దామని భావించారు. ట్యూషన్ ఫీ చెల్లించడానికి కష్టపడే విదేశీ వైద్య విద్యార్థుల కోసం స్కాలర్‌ప్ ఫండ్‌ను ఏర్పాటుచేశారు. అసోసియేషన్ ఆఫ్ అమెరికన్ మెడికల్ కాలేజెస్ ప్రకారం అమెరికాలో ప్రభుత్వ వైద్య పాఠశాలలలో స్థానిక విద్యార్థులకు సంవత్సరానికి సగటు ట్యూషన్ ఫీజు సుమారు 60,000 డాలర్లు. విదేశీ విద్యార్థు లకు 95,000 డాలర్లు ఖర్చు అవుతుంది. ప్రైవేటు వైద్య పాఠశాలల్లో విదేశీయులకు ట్యూషన్, ఫీజులు 70 వేల డాలర్ల వరకు ఖర్చవుతోంది. అంతర్జాతీయ విద్యార్థుల విషయానికొస్తే ఈ మొత్తం చాలా ఎక్కువ. ఫిలిప్పీన్స్‌లో ట్యూషన్ ఫీజులు అంత ఎక్కువగా లేవు. తోహ్ సౌత్ వెస్ట్రన్ వర్సిటీ ఏడాదికి దాదాపు 5,000 డాలర్లు ఖర్చు చేశారు. ఆసియాలో అభివృద్ధి చెందుతున్న దేశాల విద్యార్థులకు ఇది పెద్దమొత్తమే. ఇలాంటివారికి ఆ నిధిని ఖర్చు చేయనున్నారు.

## హర్యానా ఎన్నికల్లో వినేష్ ఫోగట్ కు పోటీగా కెప్టెన్ యోగేష్ బైరాగీ-బీజేపీ రెండో లిస్ట్ రిలీజ్..!




న్యూఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్ లో అసాధారణ ప్రదర్శనతో ఫైనల్ చేరుకున్నా బరువు వివాదంతో నిరాశ పరిచిన రెజ్లర్ వినేష్ ఫోగట్ ఇప్పుడు హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో అమీతుమీ తేల్చుకోబోతోంది. జులానా సీటు నుంచి ఆమెను కాంగ్రెస్ పార్టీ బరిలోకి దించింది. ఈ నేపథ్యంలో ఆమెకు పోటీగా బీజేపీ కెప్టెన్ యోగేష్ బైరాగీని రంగంలోకి దింపింది. ఇవాళ బీజేపీ 21 మంది అభ్యర్థులతో హర్యానా ఎన్నికల కోసం తమ రెండో జాబితాను విడుదల చేసింది. హర్యానాలోని జులానా సీటులో వినేష్ ఫోగట్ ను బరిలోకి దింపిన కాంగ్రెస్ కు గట్టి పోటీ ఇచ్చేందుకు సరైన అభ్యర్థి కోసం వెతుకుతున్న బీజేపీకి కెప్టెన్ యోగేష్ బైరాగీ కనిపించారు. ప్రస్తుతం బీజేపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, బీజేపీ హర్యానా స్పోర్ట్స్ సెల్ కో కన్వీనర్ గా ఉన్న బైరాగీని ఫోగట్ కు సరైన ప్రత్యర్థిగా ఆ పార్టీ భావించింది. దీంతో బైరాగీని సడన్ గా తెరపైకి తెచ్చింది. ఫేస్‌బుక్ ప్రొఫైల్‌లో బైరాగీ తనను తాను మాజీ పైలట్ గా చెప్పుకుంటున్నారు. బీజేపీ ఇవాళ ప్రకటించిన రెండో అభ్యర్థుల జాబితాలో నర్వానా, రోహ్‌తక్ స్థానాల నుంచి మాజీ మంత్రులు క్రిషన్ కుమార్ బేడీ, మనీష్ గ్రోవర్ కు చోటు దక్కింది. ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీకి సన్నిహితుడైన పవన్ సైనీని నారైన్‌గర్ స్థానం నుండి బీజేపీ పోటీకి నిలబెట్టింది. సత్పాల్ జాంబాను పుంద్రి సీటు నుంచి బరిలోకి దింపుతోంది. హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీని లాడ్వా స్థానం నుంచి బరిలోకి దిగుతున్నారు. గత వారం 67 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను ప్రకటించిన బీజేపీ.. ఇవాళ 21 మందితో రెండో లిస్ట్ విడుదల చేసింది. మిగిలిన పేర్లను కూడా త్వరలోనే ప్రకటిస్తారు.

## 499మందిలో ఏ ఒక్కరికీ రుణమాఫీ కాలేదు



హైదరాబాద్: స్వాతంత్ర్య భారతదేశంలోనే రైతు రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ అతి పెద్ద మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పి రైతులను నిండా ముంచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇందుకు ఉదాహరణే నాగర్ కర్నూల్ జిల్లా పెంటవెల్లి గ్రామమని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. పెంటవెల్లిలో 499మంది రైతులు ఉండగా.. ఏ ఒక్కరికీ రుణమాఫీ కాకపోవటం దారుణమంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే కేటీఆర్ ట్విటర్‌లో నిప్పులు చెరిగారు. రుణమాఫీ పూర్తిచేశామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రివి బూటకపు మాటలని చెప్పడానికి ఈ గ్రామమే సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. అంత మంది రైతులు ఉన్న పెంటవెల్లిలో ఒక్కరంటే ఒక్కరికీ మాఫీ కాకపోవడం పచ్చి మోసం కాక మరేమిటంటూ ప్రశ్నలు సంధించారు. గత డిసెంబర్ నుంచి ఈ ఏడాది ఆగస్టు 15 దాకా డెడ్ లైన్లు పెట్టుకుంటూ వచ్చిన సీఎం ఈ గ్రామ రైతులకు ఎందుకు మాఫీ కాలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పావుశాతం కూడా రుణమాఫీ చేయకుండా వందశాతం అయిపోయినట్టు సీఎం ఫోజులు కొడుతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే పెంట్లవెల్లి రైతులకు రుణమాఫీ చేసి నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఈ మేరకు పెంటవెల్లి గ్రామ రైతులు రుణమాఫీ కాలేదంటూ నిరసన తెలుపుతున్న వార్తాపత్రిక క్లిప్‌ను ట్వీట్‌కు కేటీఆర్ జతచేశారు.

## నలుగురు వ్యోమగాములతో.. నింగిలోకి స్పేస్‌ఎక్స్ రాకెట్



ఇంటర్నెట్ డెస్క్: ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని 'స్పేస్‌ఎక్స్ ' అంతరిక్ష సంస్థ చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైంది. తొలిసారి అంతరిక్షంలో ప్రైవేటు స్పేస్‌వాక్ నిర్వహించేందుకుగానూ.. 'పోలారిస్ డాన్ ' ప్రాజెక్టు కింద నలుగురు వ్యోమగాములను నింగిలోకి పంపింది. ఈ మేరకు ఫ్లోరిడాలో కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్-9 రాకెట్ దూసుకెళ్లింది. అంతరిక్షం నుంచి సునీతా విలియమ్స్ మాటామంతి ఈ మొత్తం మిషన్‌కు వ్యాపారవేత్త జేర్డ్ ఇస్సాక్‌మన్ నేతృత్వం వహిస్తున్నారు. అమెరికా ఎయిర్‌ఫోర్స్ మాజీ ఉద్యోగి స్కాట్ కిడ్ దీనికి పైలట్‌గా వ్యవహరిస్తున్నారు. వారితోపాటు స్పేస్‌ఎక్స్‌కు చెందిన మిషన్ ఇంజినీర్లు సారా గిల్లి, అన్నా మెనోన్ ఉన్నారు. పోలారిస్ మిషన్‌లో తలపెట్టిన మూడు మానవసహిత యాత్రల్లో ఇది మొదటిది. ఈ ప్రాజెక్టులో మొత్తం స్పేస్‌ఎక్స్ పరికరాలనే వినియోగిస్తారు.

## ప్రకాశం బ్యారేజ్ పై కుట్రలు చేసింది.. లోకేష్ సన్నిహితులే



ప్రకాశం బ్యారేజ్ పై కుట్రలు చేసింది.. లోకేష్ సన్నిహితులు, టీడీపీకి చెందిన వారనని ఆరోపణలు చేశారు అంబటి రాంబాబు. బుడమేరు, కృష్ణానది వరదలను వైసీపీ నేతలపై కక్ష తీర్చుకోవటానికి చంద్రబాబు ఉపయోగించటం దురదృష్టకరమని ఆగ్రహించారు. ప్రకాశం బ్యారేజ్ ను 3 బోట్లు ఢీకొన్న ఘటనకు వైసీపీ కుట్ర కారణమని చంద్రబాబు అపవాదు వేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలపై కేసులు పెట్టి ఇబ్బంది పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గతంలో లేనంత వరద వల్ల ఎగువ నుంచి ప్రవాహం తో వందల బోట్లు కొట్టుకు వచ్చాయని తెలిపారు. దిగువకు చిన్న బోట్లు బ్యారేజ్ నుంచి కిందకి కొట్టుకు పోతే పెద్దగా ఉన్న 3 బోట్లు మాత్రం బ్యారేజ్ దగ్గర చిక్కుకు పోయాయని పేర్కొన్నారు. పోలీసులు ఈ కేసులో అరెస్ట్ చేసిన కొమటి రాము టీడీపీ ఎన్నారై విభాగానికి చెందిన కోమటి జయరాం బంధువు అన్నారు. లోకేష్ తో ఫోటో దిగిన ఉషాద్రి కూడా వైసీపీ నేతగా చెబుతున్నారని ఆగ్రహించారు. నందిగామ సురేష్, తలశిల రఘురాం మీద మళ్ళీ కేసులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు జగన్ కు సన్నిహితంగా ఉండే వారిని అరెస్ట్ చేయాలని చంద్రబాబు చేసే చౌక బారు ఎత్తుగడలతో మీరే భ్రష్టు పడతారని హెచ్చరించారు.

## ఏలేరు వరద ముంపుపై అధికారులతో డిప్యూటీ సీఎం టెలికాన్ఫరెన్స్..



**అమరావతి,:** ఏలేరు వరద ముంపుపై అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏలేరు వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను కోరారు. రైతులకు భరోసా కల్పించండి.. వైద్య సేవలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని తెలిపారు. ఏలేరు వరద ముంపు ప్రభావితమైన 21 మండలాల్లోని 152 గ్రామాల్లో సహాయక చర్యలను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. దెబ్బ తిన్న రహదారులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు తెలిపారు. అలాగే.. ప్రాణ నష్టం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారులకు వివరించారు. మరోవైపు.. నిన్న కాకినాడ జిల్లా గొల్లప్రోలు ముంపు ప్రాంతాల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. ఏలేరు వరద ముంపు కారణంగా గొల్లప్రోలులో నీట మునిగిన జగనన్న కాలనీ, పంట పొలాలను పరిశీలించారు. ముఖ్యంగా ఏలేరుకు దిగువన గల సుద్దగడ్డవాగుకు వరద పోటెత్తడంతో స్థానిక కాలనీలు అన్నీ నీటిలో మునిగిపోయాయి. పడవలో వెళ్లి ముంపు ప్రాంతాలను పవన్ పరిశీలించారు. సుద్ధగడ్డ వాగు సమస్యకు ఇక్కడి ఎమ్మెల్యేగా పూర్తి స్థాయి పరిష్కారం చూపుతానని పవన్ కల్యాణ్ స్థానికులకు హామీ ఇచ్చారు. ఏలేరు రిజర్వాయర్ వరద పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షించి తగు సూచనలు ఇస్తున్నామన్నారు.

# నిప్పులు చిమ్మే డ్రాగన్ డ్రోన్

## ఉక్రెయిన్ అమ్ములపొదిలో కొత్త అస్త్రం

తమ భూభాగాన్ని దురాక్రమించిన రష్యా సైన్యంతో నెలల తరబడి అలుపెరగక పోరాడుతున్న ఉక్రెయిన్ బలగాల చేతికి కొత్త అస్త్రమొచ్చింది. రష్యా స్థావరాలపై భారీ స్థాయిలో మంటలు చిమ్ముతూ, పొగ వెదజల్లే కొత్త తరహా డ్రోన్‌ను ఉక్రెయిన్ యుద్ధరంగంలోకి దింపింది. అటవీప్రాంతాల్లో నక్కిన రష్యా సైనికులు, వారి యుద్ధట్యాంకులపైకి బుల్లి డ్రోన్లు ఏకధాటిగా నిప్పులు వెదజల్లుతున్న వీడియోను ఉక్రెయిన్ రక్షణ శాఖ 'ఎక్స్'లో విడుదలచేయడంతో ఈ డ్రోన్‌ల సంగతి అందరికీ తెల్సింది. రణరీతులను మార్చేస్తున్న అధునాతన డ్రాగన్ డ్రోన్ గురించి అంతటా చర్చమొదలైంది.

### ఏమిటీ డ్రాగన్ డ్రోన్

చైనాలో జానపథ గాథల్లో డ్రాగన్ పేరు ప్రఖ్యాతిగాంచింది. నిప్పులు కక్కుతూ ఆకాశంలో చక్కర్లు కొట్టే డ్రాగన్ గురించి అందరికీ తెలుసు. అచ్చం అలాగే నిప్పులను వెదజల్లుతూ ఆకాశంలో దూసుపోతుంది కాబట్టే ఈ డ్రోన్‌కు డ్రాగన్ అని పేరు పెట్టారు. సంప్రదాయక డ్రోన్లకు భిన్నంగా పనిచేస్తున్న ఈ డ్రోన్లతో రష్యా బలగాలకు నష్టం పెద్దగా ఉంటుందని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు.

ఈ డ్రోన్ ప్రత్యేకత ఏంటి


థర్మైట్ ఈ డ్రోన్‌లో ఉన్న ఏకైక ఆయుధం. అత్యధికంగా మండే స్వభావమున్న ఖనిజాన్ని, అల్యూమినియం, ఐరన్ ఆక్సైడ్ పొడి, ఇంకొంచెం ఇనుప రజను మిశ్రమాన్ని మందుగుండుగా వాడతారు. అయితే మిగతా డ్రోన్లలాగా ఇది పేలే బాంబును లక్ష్యంగాపైకి జారవిడచదు. తనలోని మిశ్రమాన్ని మండించి తద్వారా విడుదలయ్యే మంటను కొంచెం కొంచెంగా అలా దారి పొడవునా వెదజల్లుకుంటూ పోతుంది. ఊపిరి ఆడకుండా దట్టమైన పొగను సైతం వెదజల్లుతుంది. ద్రవరూపంలోకి వారిన ఖనిజం మండుతూ ఏకంగా 4,000 డిగ్రీ ఫారన్‌హీట్ వేడిని పుట్టిస్తుంది. ఇంతటి వేడి శత్రు స్థావరాలను కాల్చేస్తుంది. ఈ ద్రవఖనిజం మీద పడితే మిలటరీ గ్రేడ్ ఆయుధాలు ఏవైనా కరిగిపోతాయి. సముద్రతీర ప్రాంతాల్లో నీటి అడుగున నక్కిన శత్రువుల ఆయుధాలను ఇది కాల్చేస్తుంది. ఎందుకంటే ఇది నీటిలో కూడా మండగలదు. ఇది మీద పడితే సైనికుల శరీరం, ఎముకలు కాలిపోతాయి. మరణం దాదాపు తథ్యం. ఒకవేళ తృటిలో తప్పించుకున్నా మానసిక సమస్యలు ఎదుర్కొంటారు.

ఒక్క దెబ్బకు రెండు పిట్టలు


థర్మైట్ ఆయుధంతోపాటు అత్యంత ఖచ్చితత్వంతో లక్ష్యంపైకి దూసుకెళ్లడం ఈ డ్రాగన్ డ్రోన్ ప్రత్యేకత. సంప్రదాయక రక్షణ ఉత్పత్తులతో పోలిస్తే ఇది అత్యంత ప్రమాదకరమైందని బ్రిటన్‌లోని యుద్ధవ్యతిరేక దౌత్య సంస్థ 'యాక్షన్ ఆన్ ఆర్మ్‌డ్ వయలెన్స్' పేర్కొంది. దాడి చేయడంతో పాటు నిఘా పనులూ ఇవి ఒకే సమయంలో పూర్తిచేయగలవు. ఎందుకంటే వీటికి స్పష్టమైన కెమెరాలను బిగించారు. యుద్ధట్యాంక్, సైనికుడు, మరేదైనా స్థావరం.. ఇలా శత్రువుకు సంబంధించిన దేనిపై దాడి చేస్తుందో కెమెరాలో ఉక్రెయిన్ బలగాలు స్పష్టంగా చూడొచ్చు.

అంకుర సంస్థ చేతిలో..

ఈ డ్రాగన్ డ్రోన్‌ను ఉక్రెయిన్‌లోని స్టార్టప్ సంస్థ 'స్టీల్ హార్నెట్స్' తయారుచేసినట్లు తెలుస్తోంది. ఈ కంపెనీ తయారుచేసిన శక్తివంతమైన థర్మైట్ సాయంతో 4 మిల్లీమీటర్ల మందమైన లోహ ఉపరితలానికి సైతం కేవలం 10 సెకన్లలో రంధ్రం పడుతుందని తెలుస్తోంది. యుద్ధం మొదలైననాటి నుంచి ఉక్రెయిన్‌కు అన్ని రకాల ఆయుధాలు అందిస్తూ అమెరికా ఆదుకుంటోంది. అమెరికా తన అమ్ములపొదిలోని థర్మైట్ గ్రనేడ్లను ఉక్రెయిన్‌కు ఇస్తోందా లేదా అనేది తెలియాల్సి ఉంది. అమెరికా ఇస్తేగనక రష్యా సైతం ఇలాంటి ఆయుధాలనే ప్రయోగించడం ఖాయం.




# జిల్లాలవారీ వర్గీకరణ సరైన నిర్ణయం!



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల్లోని మొత్తం 59 ఉపకులాలకు భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిన 15శాతం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన జిల్లాల వారీగా వర్గీకరణ చేయడమే సరైనది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటారన్న ఖ్యాతి ఉన్నది. ఈ సామాజిక సంస్కరణ కోణంలోనే ఎస్సీల్లోని అసమానతలను తొలగించాలంటే ఎస్సీ రిజర్వేషన్లను జిల్లా యూనిట్‌గా వర్గీకరణ చేయడమే మార్గమని చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ముప్పై ఏళ్ళ పాటు చేసిన ఎన్నో పోరాటాల తర్వాత, భారత ప్రధాని మోదీ హామీతో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ సుప్రీంకోర్టులో వేగంగా ముందుకు కదిలింది. ఇదే సమయంలో మందకృష్ణ మాదిగ విజ్ఞప్తి మేరకు తెలుగుదేశం పార్టీ అధినేతగా మాజీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు మాదిగలకు ఎస్సీ వర్గీకరణ చేసి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అందువల్లనే మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మాదిగలు 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంలో వాడవాడలా ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించారు. ఎన్డీఏ గెలుపే మాదిగల గెలుపుని నినదించారు. ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అఖండ మెజారిటీతో విజయం సాధించింది. మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం చిత్తూరు జిల్లా కుప్పంలో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబునాయుడు ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి స్థాయిలో పునరుద్ఘాటించారు. ఎట్టకేలకు 2024 ఆగస్టు 1న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్ర చూడ్ ఆధ్వర్యంలోని ఏడుగురు సభ్యులు గల రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని ఒక చారిత్రాత్మక తీర్పును వెల్లడించింది. ఈ తీర్పు వెలువడిన నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉమ్మడి కర్నూలు జిల్లా శ్రీశైలంలో ఏర్పాటు చేయబడిన సభలో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని, జిల్లాల వారీగా వర్గీకరణ చేసి ఎస్సీలోని అన్ని ఉపకులాలకు సమన్యాయం చేస్తామని, గతంలోనే ఎస్సీ వర్గీకరణ చేసి ఎస్సీ ఉపకులాలకు సామాజిక న్యాయం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే అంటూ సుప్రీంకోర్టు తీర్పుపై సానుకూలంగా స్పందించారు. ఆ తర్వాత జరిగిన తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సమావేశంలో కూడా ఎస్సీ వర్గీకరణ చేస్తామని తీర్మానం చేశారు. ఆగస్టు 15న భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అమరావతిలో జరిగిన సభలో కూడా ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. అయితే జిల్లాల యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ చేస్తామని చంద్రబాబునాయుడు హామీ ఇవ్వడంతో అనంతపురం జిల్లా మాదిగలు సంబరపడిపోతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మాదిగలు అత్యధికంగా జనాభా కలిగిన జిల్లా అనంతపురం జిల్లా. అందువల్ల ఈ జిల్లాలో పేదరికం, వెనుకబాటుతనం, నిరుద్యోగిత ఎక్కువగా ఉంది. ఈ జిల్లాలో మాదిగలకు దాదాపు 12 శాతం రిజర్వేషన్లు రావడానికి అవకాశం ఉందని, మా బతుకులు బాగుపడిపోతాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీల జనాభా 16శాతం. అందులో మాలలు 7.5శాతం, మాదిగలు 6.5శాతం, రెల్లి, ఇతర ఉపకులాలు 2శాతం జనాభా కలిగి ఉన్నాయి. ఇందులో వర్గీకరణ కోరుతున్న కులాల జనాభా 9.5శాతం, వర్గీకరణను వ్యతిరేకిస్తున్న మాలల జనాభా 8.5శాతం మాత్రమే, అంతిమంగా ఎస్సీ వర్గీకరణ కోరుకుంటున్న కులాల జనాభానే 1 శాతం ఎక్కువ ఉంది. తెలుగుదేశం పార్టీ ఆది నుండి మాదిగ సమాజానికి అండగా నిలుస్తూనే ఉంది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మాదిగ సామాజికవర్గానికి చెందిన మహేంద్రనాథ్‌ను ఆర్థికశాఖ మంత్రిగా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే. అదేవిధంగా ఇదే తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం రాష్ట్ర హోం మంత్రిగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వంగలపూడి అనిత పదవీ బాధ్యతలు చేపట్టారు. ప్రత్యేకంగా ఎస్సీల విద్యాభివృద్ధి కోసం ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం, అంబేడ్కర్ విదేశీ విద్యా పథకం లాంటి 27 పథకాలు అమలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే. మాదిగల అభ్యున్నతి పట్ల తెలుగుదేశం పార్టీకి సానుకూల దృక్పథం ఉండడం వల్లనే ఈనాడు సుప్రీంకోర్టు తీర్పును ఆహ్వానిస్తూ విద్య, ఉద్యోగ రంగాల్లో వర్గీకరణ చేయడానికి ముందుకు వచ్చింది. ఈ మేరకు జిల్లాల యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ చేస్తామన్న చంద్రబాబునాయుడు నిర్ణయాన్ని మాదిగ, ఉపకులాలు వేనోళ్ల కొనియాడుతున్నాయి.

# తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తాయా.. బీఆర్ఎస్ నేతల మాటల్లో నిజమెంత







తెలంగాణలో త్వరలోనే పది శాసనసభ స్థానాలకు ఉప ఎన్నికలు వస్తాయని.. తమ పార్టీ విజయం సాధిస్తుందంటూ సోమవారం నుంచి బీఆర్ఎస్ నేతలు ప్రచారం ప్రారంభించారు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందని.. దీంతో ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టు సింగిల్ జడ్జ్ ఇచ్చిన తీర్పు తర్వాత తెలంగాణలో ఉప ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ మాత్రం హైకోర్టు తీర్పుపై ఆచితూచి వ్యవహరిస్తోంది. న్యాయస్థానం తీర్పును గౌరవిస్తున్నామంటూనే.. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ తుది నిర్ణయం తీసుకుంటారని చెబుతోంది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు అసెంబ్లీ కార్యదర్శికి ఆదేశాలు జారీచేసింది. హైకోర్టు తీర్పు తర్వాత స్పీకర్ నిర్ణయం ఎలా ఉండబోతుందనేది ఆసక్తిగా మారింది. అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారా.. లేకుండా డివిజన్ బెంచ్‌ను ఆశ్రయిస్తారా అనే విషయంలోనూ స్పష్టత రావాల్సి ఉంది.

### కష్టం.. నష్టం..

### అనర్హత వేటు పడుతుందా..

హైకోర్టు తీర్పు తర్వాత ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. పీఏసీ ఛైర్మన్ విషయంలో స్పీకర్ తీసుకున్న నిర్ణయం రాజకీయ వివాదానికి కారణమైంది. వాస్తవానికి పీఏసీ ఛైర్మన్ పదవిని ప్రతిపక్ష పార్టీ ప్రతిపాదించిన నాయకుడికి ఇవ్వడం సంప్రదాయంగా వస్తోంది. అయితే బీఆర్ఎస్ నుంచి గెలిచిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పీఏసీ ఛైర్మన్‌గా నియమిస్తూ స్పీకర్ కార్యాలయం నిర్ణయం తీసుకుంది. ఇటీవల అరికెపూడి గాంధీ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనను పీఏసీ ఛైర్మన్‌గా ప్రకటించడం ద్వారా అరికెపూడి గాంధీని ఇప్పటికీ స్పీకర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే గుర్తిస్తున్నారా అనే అనుమానం కలుగుతోంది. ఒకవేళ పీఏసీ ఛైర్మన్ విషయంలో అరికెపూడి గాంధీని సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గుర్తిస్తే.. మిగతా తొమ్మిదిమంది ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ ఇదే నిర్ణయం తీసుకునే అవకాశం లేకపోలేదు.

### ఉత్తరాంధ్రలో కుంభవృష్టి

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న బీఆర్ఎస్ పిటిషన్‌పై స్పీకర్ నిర్ణయం తీసుకోవడానికి ముందు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల అభిప్రాయాలను తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఎమ్మెల్యేల అభిప్రాయం తెలుసుకున్న తర్వాత వాళ్లను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే పరిగణిస్తున్నట్లు స్పీకర్ నిర్ణయం తీసుకుంటారా.. లేదంటే అనర్హత వేటు వేస్తారా అనేది కీలకం కానుంది. అనర్హత వేటువేస్తే తెలంగాణలో ఉప ఎన్నికలు రావడానికి అవకాశం ఉంటుంది. లేదంటే మాత్రం ఉప ఎన్నికలకు అవకాశం ఉండదు. హైకోర్టు తీర్పుపై స్పీకర్ లేదా.. స్పీకర్ కార్యాలయం డివిజన్ బెంచ్‌ను ఆశ్రయిస్తుందా.. లేదంటే నాలుగు వారాల్లోపు స్పీకర్ నిర్ణయాలన్ని వెలువరిస్తారా అనేది తెలియాల్సి ఉంది.